ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

వరంగల్ fb.com/vaartha

PUBLISHED FROM WARANGAL, KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-8-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 207, పేజీలు : 8+16 వెల : 6.50



బిజెపిలో చేరిన ఎర్రబెల్లి ప్రదీప్‌రావు 3లో

గుజరాత్ సర్కార్‌కు 'సుప్రీం' నోటీసులు 5లో




## రాజాసింగ్ మళ్లీ అరెస్టు

### ఆయనపై పిడి యాక్ట్ నమోదు: సివి ఆనంద్

### గోషామహల్ ఎమ్మెల్యే చర్లపల్లి జైలుకు తరలింపు

### రాజాసింగ్‌పై 101 క్రిమినల్ కేసులు

### ఒక ఎమ్మెల్యేపై పిడి చట్టం తెలుగు రాష్ట్రాల్లో మొదటిసారి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు25:** గోషామహల్ బిజెపి ఎమ్మెల్యే రాజా సింగ్‌ను గురువారం మరోసారి పోలీసులు అరెస్ట్ చేశారు. రాజాసింగ్ ఇంటికి వెళ్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఓ వర్గంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ పలు స్టేషన్లలో ఫిర్యాదులు అందడంతో పోలీసులు ఆయనను అరెస్ట్ చేసేందుకు సన్నద్ధమయ్యారు. గురువారం ఉదయం షాహినాయత్‌గంజ్,మంగళ్‌హాట్ కేసులకు సంబంధించి రాజాసింగ్‌కు 41 సిఆర్పీసీ కింద పోలీసులు నోటీసులు ఇచ్చారు. 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని మంగళ్‌హాట్ పోలీసులు కోరారు. ఈ ఏడాది ఫిబ్రవరి 19,ఏప్రిల్ 12న రాజాసింగ్‌పై నమోదైన కేసుల్లో ఈ నోటీసులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో రాజాసింగ్ ఇంటి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇంటి వద్ద భారీగా పోలీసులు మోహరించారు. రాజాసింగ్ ఇంటికి వెళ్లే దారిలో పోలీసులు బారికేడ్లు వేశారు. సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం రాజాసింగ్‌ను చర్లపల్లి జైలుకు తరలించారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఘర్షణ వాతావరణం నెలకొన్న కారణంగా అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. కార్పొరేటర్‌గా రాజకీయ ప్రవేశం చేసిన ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారు. తన వ్యాఖ్యలతో తరచూ వివాదాస్పదం అవుతుంటారు. ఆయనపై పలు కేసులు నమోదై పెండింగ్‌లో ఉన్నాయి. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై పీడీ యాక్ట్ కింద నమోదు చేసినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ వెల్లడించారు. ఆయనపై మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాజాసింగ్‌పై రౌడీషీట్ నమోదైందన్నారు. తరచు రెచ్చగొట్టే ప్రసంగాలు ≫2



- మతం పేరుతో మంటలు రేపుతున్న బిజెపి
- పచ్చని తెలంగాణలో చిచ్చుపెడితే సహించం
- ప్రాంతీయ పార్టీలను అణచివేస్తున్న ప్రధాని మోడీ
- రైతు బీమా, రైతు బంధును దేశమంతా ప్రశంసిస్తోంది..
- రంగారెడ్డి జిల్లా కొత్త కలెక్టరేట్‌ను ప్రారంభించిన సిఎం కెసిఆర్

## పంటలా! మంటలా?



కొంగరకలాన్‌లో గురువారం ముఖ్యమంత్రి కెసిఆర్ బహిరంగ సభకు హాజరైన అశేష ప్రజానీకం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** పచ్చని తెలంగాణలో మతం పేరుతో మంటలు రేపాలని ప్రయత్నిస్తున్న కేంద్రంపై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిప్పులు చెరిగారు. గురువారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని కొంగరకలాన్‌లో నూతనంగా నిర్మించిన రంగారెడ్డి జిల్లా నూతన కలెక్టరేట్ భవనాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ.... కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన 8ఏళ్ల కాలంలో ప్రధానమంత్రి మోడీ ప్రాంతీయ పార్టీలను పూర్తిగా అణిచివేత దోరణితో వ్యవహరిస్తున్నారని, తొమ్మిది రాష్ట్రాల్లో ఏదో రకంగా ప్రాంతీయ పార్టీలను తమ తాపేదారులుగా మార్చుకోవడానికి ప్రయత్నించడం సిగ్గుచేటాన్నారు. తమిళానాడులో సీఎం స్టాలీన్ ప్రభుత్వాన్ని కూల్చడానికి ప్రయత్నించారని, అదేవిధంగా పశ్చిమ బెంగాల్‌లో మమత బెనార్జీ ప్రభుతాన్ని, బీహార్‌లో నితీష్‌కుమార్ ప్రభుత్వాన్ని, గతమూడు నాలుగురోజుల్లో ఢిల్లీలో అమ్‌ఆద్మీ పార్టీ అరవింద్ కేజ్రీవాల్ పార్టీని ≫2

## తెలంగాణకు అవార్డు




గురువారం ఢిల్లీలో ప్రత్యేక అవార్డు అందుకుంటున్న మంత్రి కెటిఆర్

### ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజెనెస్‌లో రాష్ట్ర ప్రభుత్వ సేవలకు గుర్తింపు

### ఢిల్లీలో అవార్డు అందుకున్న మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు25:** వ్యాపారాన్ని సులభతరం చేయడం(ఈవోడీబీ)లో అత్యుత్తమ ప్రతిభ చూపిన తెలంగాణ ప్రభుత్వానికి ప్రఖ్యాత బిజినెస్ మ్యాగజైన్ ఎకనమిక్ టైమ్స్ అవార్డును అందించింది. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు అత్యుత్తమంగా ఉన్నాయని ప్రశంసించింది. గురువారం సాయంత్రం ఢిల్లీలో జరిగినో డిజిటెక్ కాంక్లేవ్-2022'లో తెలంగాణ ప్రభుత్వం తరఫున మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పాల్గొని ఈ పురస్కారాన్ని అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వ శాఖలు విడుదల చేసిన నివేదికలతో పాటు క్షేత్రస్థాయిలో జరిపిన విస్తృత పరిశోధన,అధ్యయనం ఆధారంగా తెలంగాణను అవార్డుకు ఎంపిక చేశారు. వ్యాపారాన్ని సులభతరం చేసేందుకు అమలు చేస్తున్న సంస్కరణలతో పాటు' మీ సేవ' పోర్టల్ ద్వారా ప్రజలకు మెరుగైన డిజిటల్ సేవలను అందిస్తున్నందుకుగానూ తెలంగాణ ప్రభుత్వానికి ఈ అవార్డు వరించింది. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మీసేవ కార్యకలాపాల్లో తీసుకువచ్చిన మార్పులు ముఖ్యంగా మొబైల్ ఆధారిత ప్రభుత్వ సేవలు,కాంటాక్ట్ లెస్ గవర్నెన్స్ దిశగా చేపడుతున్న కార్యక్రమాలు... టి వాలెట్ సాధించిన మైలురాళ్లను వివరించారు. టిఎస్ ఐపాస్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న 15 రోజులలో,టిఎస్ బీపాస్‌లో దరఖాస్తు చేసుకున్న 21 రోజులలో అనుమతులను పొందవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న ఈవోడీబీ ర్యాంకుల్లో తెలంగాణ ఎల్లప్పుడూ ≫2



## పాదయాత్రకు హైకోర్టు ఓకే

### నేడు తిరిగి ప్రారంభించనున్న బండి సంజయ్

### రేపు హనుమకొండలో ముగింపు సభ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు25:** బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన ప్రజాసంగ్రామ పాదయాత్రకు హైకోర్టు అనుమతిచ్చింది. ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో జనగామ జిల్లాలో బండి సంజయ్ పాదయాత్ర నిలిపివేయాలంటూ వర్ధన్నపేట ఏసీపీ ఇచ్చిన నోటీసులను హైకోర్టు సస్పెండ్ చేసింది. పోలీసులు ఇచ్చిన నోటీసులు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని హైకోర్టు వ్యాఖ్యానించింది. దీంతో బండి సంజయ్ పాదయాత్రకు మార్గం సుగమమైంది. శుక్రవారం ఉదయం బండి సంజయ్ పాదయాత్ర తిరిగి ప్రారంభం కానుంది. షెడ్యూల్ ప్రకారం గురువారం రాత్రి యాత్ర ఎక్కడ ముగుస్తుందో అక్కడి నుంచి తిరిగి ప్రారంభం కానున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు బండి సంజయ్ చేపట్టిన మూడో విడత ప్రజా సంగ్రామ యాత్రకు అడుగడుగున అడ్డంకులు ఎదురైన సంగతి తెలిసిందే. నిరసనలు, ఆందోళనలు, సవాళ్లు, ప్రతి సవాళ్లు దాడులు ప్రతి దాడులతో సాగుతున్న పాదయాత్రకు ≫2

## చివరగా 5 కీలక కేసులపై విచారణ

### పదవీ విరమణ ముందు వరకు కీలక తీర్పులిచ్చిన ఎన్వీ రమణ

### నేటితో ముగియనున్న పదవీ కాలం



**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్వీరమణ శుక్రవారం పదవీవిరమణ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఆయన పదవీవిరమణకు ముందురోజు పలు కీలక కేసులను విచారించారు. బిల్కిస్ బానో అత్యాచార దోషులకు క్షమాబిక్ష ప్రసాదించడంపై సుప్రీంకోర్టులో దాఖలయిన కేసును ఆయన విచారణకు స్వీకరించారు. 2002లో గుజరాత్ అల్లర్ల సందర్భంగా ముస్లిం మహిళ బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం జరిగింది. అయితే ఈకేసులో జీవితఖైదు పడిన 11 మందిని ఇటీవలే స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా క్షమాబిక్ష కింద విడుదలచేసారు. దాంతో గుజరాత్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈక్రమంలో సిపిఎం మహిళా నేత సుభాషిణి ఆలీ, పాత్రికేయురాలు చిత్రనిర్మాత రేవతి లాల్, మాజీ ఫిలాసఫీ ప్రొఫెసర్, ఉద్యమకారిణి రూప్‌రేఖావర్మలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరు దాఖలుచేసిన పిటిషన్‌ను చీఫ్‌జస్టిస్ ఎన్వీరమణ, అజయ్ రస్తోగి, జస్టిస్ విక్రమ్‌నాథ్‌లతోకూడిన ధర్మాసనం నేడు విచారించింది. గుజరాత్ ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. ఈ 11 మంది దోషులను ఈ కేసులో వాదులుగాచేర్చాలని స్పష్టం చేసారు. అలాగే ఇజ్రాయిల్ కంపెనీనుంచి భారత ప్రభుత్వం కొనుగోలుచేసిన పెగాసస్ సాఫ్ట్‌వేర్ సాయంతో ప్రముఖుల ఫోన్లపై నిఘా వేస్తున్నారని కొంతకాలం కిందట తీవ్రదుమారం రేగింది. కేంద్రం నిఘా నేత్రం కింద అనేకమంది విలేకరులు, రాజకీయ పార్టీలనాయకులు, సామాజిక ఉద్యమకారులు, న్యాయ వాదులు అధికారులు ఒక సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఇతరులు కూడా ఉన్నారంటూ ఆరోపణలు వినిపించాయి. పెగాసస్ కుంభకోణంలో నిగ్గు తేల్చేందుకు సుప్రీంకోర్టు ముగ్గురుసభ్యులతోనిపుణుల కమిటీని కూడా ఏర్పాటుచేసింది. ఈ కేసుకు సంబంధించిన విచారణను కూడా ఎన్వీరమణతో ఉన్న బెంచ్‌చేపట్టింది. తాము పరీక్షించిన 29 మొబైల్‌ఫోన్లలో పెగాసస్ స్పైవేర్ కనిపించలేదని ముగ్గురుసభ్యుల నిపుణుల కమిటీ సుప్రీంకోర్టుకు నివేదించింది. అయితే ఆ 29 ఫోన్లలో ఐదు ఫోన్లలో ఓమాల్వేర్‌కనిపించిందని, కానీ అది పెగాసస్ స్పైవేర్‌కాదని సుప్రీంకోర్టుకు నివేదించింది. అదేసమయంలో కేంద్ర ప్రభుత్వం తాము ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీకి సహకరించలేదన్న విషయం కూడా సుప్రీం గుర్తించింది. ఈ నివేదికను సుప్రీంకోర్టు వెబ్‌పొలట్‌లోకి అప్‌లోడ్‌చేసే అవకాశం ఉందని ఎన్వీరమణ ధర్మాసనం సూత్రప్రాయంగా తెలిపింది. కాంగ్రెస్‌నేత చిదంబరం కేంద్ర హోంమంత్రిగా ఉన్న సమయంలో ఆయన కుమారుడు కార్తీ చిదంబరం ఓ చైనా కంపెనీ వ్యక్తులకు వీసాలు ఇప్పించారని, అందుకు బదులుగా భారీ ముడుపులు అందుకున్నారని సిబిఐ అభియోగాలునమోదుచేయగా ఇడి మనీలాండరింగ్‌కేసునమోదుచేసింది. ఈకేసులో కార్తి చిదంబరం దాఖలుచేసిన సమీక్షా పిటిషన్‌నేడు రమణ బెంచ్‌ముందుకు విచారణకు వచ్చింది. ఇడిఅభియోగాలను సమర్థిస్తూ సుప్రీంకోర్టు జులై 27న ఇచ్చినతీర్పును సమీక్షించాలనికార్తి చిదంబరం తన పిటిషన్‌లోకోరారు. దీనిపై స్పందించిన ఎన్వీరమణ ధర్మాసనం కేంద్రానికి రెండు నిర్దిష్ట అంశాలపై ≫2

### బిజెపి బహిరంగ సభకు

## అనుమతి 'నో'

### కోర్టుకు వెళ్లి అనుమతి తెచ్చుకుంటాం: బిజెపి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు25:** బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్ర ఈనెల 27తో ముగుస్తుంది. అదే రోజు హన్మకొండ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో బహిరంగ సభను నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో కాలేజీ ≫2



సునీతా రావు (హైదరాబాద్)



టిఎస్ శ్రీధర్ (మహబూబ్‌నగర్



కందాల రామయ్య (ములుగు)

## నలుగురికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

### ముగ్గురు తెలంగాణ.. ఒకరు ఏపి నుంచి ఎంపిక

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల నుంచి నలుగురు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ముగ్గురు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఒక ఉపాధ్యాయుడు ఉన్నారు. జాతీయ స్థాయిలో ఉపాధ్యాయులకు ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు కేంద్ర విద్యా శాఖ 46 మందిని ఎంపిక చేసింది. అందులో ఇద్దరు తెలంగాణకు చెందిన వారు ఉన్నారు. వారిలో ఒకరు ≫2



### కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 60.36 కోట్లు

మరణాలు-64.80 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 10,725

మరణాలు - 36

**రాష్ట్రంలో కొత్తగా**

**278 కేసులు**

మృతులు జీరో

2లో

## సెప్టెంబరు 7 నుంచి ఇసెట్-2022 కౌన్సెలింగ్

### 9 నుంచి వెబ్ ఆప్షన్లు ప్రారంభం

### 17న సీట్ల కేటాయింపు

### అడ్మిషన్ల కన్వీనర్ నవీన్ మిట్టల్

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ఇంజనీరింగ్, బీఫార్మసీ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈసెట్-2022 కౌన్సెలింగ్‌ను సెప్టెంబర్ 7 నుంచి ప్రారంభించనున్నారు. 9 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్లను ప్రారంభించడంతోపాటు.. వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఈసెట్ అడ్మిషన్ల కన్వీనర్, సాంకేతిక విద్య శాఖ ≫2



గురువారం వెలిమినేడులోని హిండిస్ ల్యాబ్‌లో రియాక్టర్ పేలిన దృశ్యం

## హిండిస్ ల్యాబ్‌లో పేలిన రియాక్టర్

### ఏడుగురికి గాయాలు.. ముగ్గురి పరిస్థితి విషమం

### నల్గొండ జిల్లా వెలిమినేడులో ఘటన

### యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కార్మికుల ఆందోళన

**చిట్యాల రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** హిండిస్ ల్యాబ్ రసాయన పరిశ్రమలో ప్రమాదవశాత్తు రియాక్టర్ పేలి ఆరుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. కంపెనీ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, పోలీసులు, స్థానికులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి అతిసమీపంలోని ≫2



శుక్రవారం న్యూఢిల్లీలో టాంజానియా రక్షణ మంత్రి డాక్టర్ స్టెర్గోమేనా లారెన్స్‌కు స్వాగతం పలుకుతున్న రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

# హైకోర్టు అనుమతి

≫ ర్యాలీలపై నిషేధం విధిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి ఉత్తర్వులు జారీ చేశారు. శాంతిభద్రతలను కాపాడాలనే ఉద్దేశంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్-30 ప్రకారం బహిరంగ సభలు, సమావేశాలు ర్యాలీలపై నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. శుక్ర వారం నుంచి 31 ఉదయం 6 గంటల వరకు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని స్పష్టం చేశారు. ఆదేశాలు ఉల్లంఘించిన వారిపై చట్లపరమైన చర్యలు తీసుకుంటామని సిపి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.
బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌చేపట్టిన మూడో విడత ప్రజా సంగ్రామ యాత్ర సాగితే శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందంటూ ప్రభుత్వం హైకోర్టులో వేసిన అప్పీల్‌పై విచారణ వాయిదా పడింది. సీజే జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం విచారణను సోమవారానికి వాయిదా వేసింది. బండి సంజయ్ పాదయాత్రను ఆపాలంటూ పోలీసులిచ్చిన నోటీసును హైకోర్టు సింగిల్ జడ్జి గురువారం సస్పెండ్ చేశారు. ప్రజాసంగ్రామ యాత్రకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఈ క్రమంలోనే సింగిల్ జడ్జి ఉత్తర్వులను సవాల్ చేస్తూ ప్రభుత్వం లంచ్ మోషన్ దాఖలు చేసింది. అప్పీల్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని సీజే ధర్మాసనాన్ని కోరింది. పాదయాత్ర సాగితే శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని ప్రభుత్వం తెలిపింది. ఈ క్రమంలోనే మధ్యాహ్నం రెండున్నర గంటలకు విచారణ చేపట్టిన సిజె జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం... విచారణను సోమవారానికి వాయిదా వేసింది.



శుక్రవారం తిరుపతిలో జరిగిన జాతీయ కార్మిక సదస్సు ముగింపు సమావేశంలో పాల్గొన్న కేంద్ర కార్మిక మంత్రి భూపేంద్ర యాదవ్

# రాజ్యాంగ పరిరక్షణకే కృషి

≫ కేసులపరిష్కారంకోసం న్యాయవ్యవస్థకు ఆధునిక టెక్నాలజీ అవసరమని, కృత్రిమమేధ కూడా ఇందుకు ఉపయోగపడుతుందని అన్నారు. అందుకోసంపూర్తి న్యాయవ్యవస్థలో అధునిక సాంకేతికపరిజ్ఞానాన్ని ఏర్పాటుచేయాలని అన్నారు. కొవిడ్ మహమ్మారి కాలంలోకూడా కోర్టులు పనిచేసేందుకు ప్రాధాన్యతనిచ్చామని, ఇతర వాణిజ్యసంస్థల తరహాలో మార్కెట్‌నుంచి న్యాయవ్యవస్థకు నేరుగా టెక్నాలజీ సామగ్రిని సమకూర్చుకోలేమన్నారు. విశ్వపౌరులుగా సమిష్టిగా ప్రగతిశీల ప్రపంచంకోసం కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నాలో ఊపిరి ఉన్నంతవరకూ రాజ్యాంగపరిరక్షణకోసం పాటుపడతానని, దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్ అనే గురజాడ సూక్తిని నిత్యం గుర్తుంచుకుంటానని అన్నారు.
అంతకుముందు ఆయన ప్రసంగిస్తూ కనీసవసతులులేని గ్రామంనుంచి తన ప్రస్థానం ప్రారంభం అయిందని 12 ఏళ్ల వయసులో తాను తొలిసారి కరెంటును చూసానన్నారు. ఒసాధారణకుటుంబంలో ఉండే అన్ని కష్టాలు అనుభవించానని, నాకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు, స్ఫూర్తిదాయకంగా నిలిచినవారికి రుణపడి ఉంటానన్నారు. 17 ఏళ్లవయసులో విద్యార్థిసంఘం ప్రతినిధిగా వ్యవహరించానని, అంచలంచెలుగా ఎదుగుతూ సుప్రీంకోర్టువరకూ వచ్చానని జస్టిస్ రమణ వెల్లడించారు. సత్యమేవ జయతే అనేదితాను నమ్మేసిద్ధాంతమని, నా వ్యక్తిగత జీవితంలో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయని, అనేక అవాంతరాలు ఎదురైనా మౌనంగా భరిస్తూ నిలిచానన్నారు. నాతోపాటు నాకుటుంబం కూడా ఆవేదనకు గురైందని, కర్తవ్యనిర్వహణలో నావంతు పాత్రపోషించాననే విశ్వసిస్తున్నట్లు తెలిపారు. నేను సాధించిన ప్రతి గెలుపులోనూ నా సహచర జడ్జిల భాగస్వామ్యం ఎంతో ఉందని, నాపదవీకాలంలో సొలిసిటర్‌జనరల్ తుషార్ మెహతా సహకారం మరిచిపోలేనని సుప్రీంకోర్టులో సహకారం అందించిన కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు చెప్పారు. కేసులపరిష్కారంలో కొత్త పంథా తీసుకువచ్చామని, మౌలిక సదుపాయాల కల్పనలోనూ మావంతు కృషిచేసానని, సుప్రీం కొల్లిజియంతో కలిసి చర్చించి మొత్తం 255 మంది న్యాయమూర్తుల నియామకానికి సిఫారసుచేసామని, ఇప్పటివరకూ 224 మంది న్యాయమూర్తుల నియామకం జరిగిందని జస్టిస్ రమణ పేర్కొన్నారు. ఈ వృత్తిలో అనేక ఒడిదొడుకులు వస్తాయని న్యాయవాదులు గ్రహించాలని, న్యాయవాద వృత్తి కత్తిమీద సాములాంటిదని, ప్రతి పేదవాడికి న్యాయం అందించడమే జడ్జి ప్రధాన లక్ష్యమని, నవతరం జడ్జిలపై గురుతర బాధ్యత ఉందని, తనతర్వాత వచ్చే చీఫ్‌జస్టిస్ యుయులలిత్ ఇప్పటికే తన గొప్పతనం నిరూపించుకున్నారని, ఆయనకు నా శుభాకాంక్షలని తెలిపారు. 13 ఏళ్లపాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా రమణ పనిచేసారు. 48వ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా విశేష సేవలందించారు. తర్వాత ఢిల్లీ హైకోర్టుప్రధాన న్యాయమూర్తిగాను, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవిని అలంకరించారు. 2021 ఏప్రిల్ 24వ తేదీ నుంచి చీఫ్ జస్టిస్‌గా ఎన్వీరమణ కొనసాగారు.
ఇదిలా ఉండగా, సుప్రీంకోర్టు సుప్రీంకోర్టు ప్రొసీడింగ్స్ ప్రత్యక్ష ప్రసారానికి నాంది పలికి సంచలనం క్రియేట్ చేశారు జస్టిస్ ఎన్వీ రమణ. తన చివరి వర్కింగ్ డేరోజు సుప్రీంకోర్టులో విచారణను లైవ్‌లో చూసే అవకాశం కల్పించారు సిజెఐ ఎన్వీ రమణ. ప్రొసీడింగ్స్‌ను లైవ్ స్ట్రీమింగ్ చేయడం సుప్రీంకోర్టు చరిత్రలో ఇదే తొలిసారి. రాజకీయ పార్టీ ఉచిత హామీలపై దాఖలైన పిటిషన్‌తో పాటు ఇంకొన్ని కీలక కేసుల్లో సిజెఐ ఎన్వీ రమణ బెంచ్ విచారణ నిర్వహించింది. ఈ ప్రొసీడింగ్స్‌లో సుప్రీంకోర్టు ప్రత్యక్ష ప్రసారం చేసింది. ఉచిత హామీల విచారణను ముగ్గురు జడ్జిల కొత్త బెంచ్‌కు బదలీ చేస్తున్నట్లు ప్రకటించారు సిజెఐ. ఉచితాల అంశాలపై లోతుగా విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.
ఎన్వీ రమణపై న్యాయవాదుల ప్రశంసలు: 16 నెలల పాటు సిజెఐగా కొనసాగిన జస్టిస్ ఎన్వీ రమణ పలు కీలక కేసులను విచారించడంతో పాటు న్యాయవ్యవస్థలోని సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేశారు. కోర్టుల్లో మౌలిక సదుపాయాలు, న్యాయమూర్తుల నియామకాలపై ప్రత్యేకంగా పని చేశానని ఆయన చెప్పారు.
తనకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా న్యాయ వ్యవస్థ అవసరాలను తీర్చిదిద్దేందుకు జస్టిస్ ఎన్వీ రమణ విశేషంగా కృషి చేశారని పలువురు న్యాయవాదులు ప్రశంసించారు. ఆయన కృషి చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. అద్భుతమైన ప్రగతిశీల దృక్పథం ఉన్న ఆయన న్యాయవ్యవస్థ అవసరాలను వేగంగా తీర్చగలిగారని ప్రశంసించారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:26/08/22

DAY - SINGAM SERIES Dr No:149
1st Prize Rs.100000/- 186183
2nd Prize Rs.7000/- 69594
3rd Prize Rs.3500/-
03166 05890 20108 36832 43059
63610 73301 77684 85668 86199
4th Prize Rs.200/-
1395 1822 2116 2290 3468 3728 4594
5549 6962 9785
5th Prize Rs.100/-
0232 0239 0335 0804 0962 1141 1465
4276 5344 7130
6th Prize Rs.50/-
0020 1320 3290 4800 5682 7061 8508
0098 1407 3373 4802 5735 7152 8579
0122 1674 3570 4861 5954 7184 8591
0159 1784 3659 4902 5987 7212 8709
0338 1958 3680 4997 6283 7314 8791
0428 2121 3907 5066 6293 7591 8964
0469 2200 3987 5199 6313 7725 9008
0675 2302 4131 5273 6445 7766 9517
0822 2583 4196 5362 6708 7815 9714
0842 2622 4296 5485 6735 7868 9932
1147 2796 4411 5496 6750 7977
1189 3018 4525 5565 6768 8163
1200 3067 4659 5578 6932 8172
1225 3122 4755 5607 6957 8205
1227 3205 4775 5632 7032 8352

DAY - KUIL SERIES Dr No:149
1st Prize Rs.100000/- 131897
2nd Prize Rs.7000/- 06715
3rd Prize Rs.3500/-
01773 06804 08191 09947 19668
31398 35573 54875 65483 70889
4th Prize Rs.200/-
0108 0181 0667 2874 5210 5217 6425
7853 7976 8323
5th Prize Rs.100/-
2350 2867 3056 4955 6317 6699 6915
7460 8515 9295
6th Prize Rs.50/-
0005 1727 2942 4151 5594 6918 8872
0206 1799 3028 4206 5733 6929 8903
0213 1861 3153 4279 5867 7241 8955
0294 1890 3282 4308 6001 7552 9197
0432 1920 3359 4383 6055 7556 9372
0563 1929 3553 4458 6063 7598 9440
0564 2134 3567 4539 6074 7701 9454
0608 2207 3681 4717 6081 8027 9636
0690 2258 3856 4877 6084 8060 9892
0972 2458 3921 5198 6250 8125 9986
1103 2461 3944 5238 6395 8486
1164 2489 3970 5251 6422 8510
1275 2580 4034 5261 6531 8674
1386 2788 4095 5334 6600 8769
1718 2860 4100 5421 6805 8795

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:26/08/22

DAY - ROSA SERIES Dr No:149
1st Prize Rs.100000/- 864135
2nd Prize Rs.7000/- 75469
3rd Prize Rs.3500/-
10571 15298 25989 50526 59242
73333 83772 84785 97325 97879
4th Prize Rs.200/-
2016 2590 3715 3966 5300 5484 5819
6686 7471 7473
5th Prize Rs.100/-
0076 0191 0644 0898 2676 3358 4631
6951 6964 8412
6th Prize Rs.50/-
0183 1684 2938 4019 6013 7746 8782
0455 1874 2952 4115 6201 7837 8796
0593 1897 3173 4207 6263 7870 8858
0635 1946 3314 4232 6355 7938 8864
0772 1970 3324 4268 6378 7955 9007
0778 1978 3457 4354 6515 7982 9335
0991 1987 3473 4507 6616 7988 9347
1103 2069 3495 4662 6626 8142 9419
1153 2373 3511 4893 6800 8271 9472
1236 2401 3635 4907 6953 8287 9682
1413 2431 3694 4958 7023 8311
1501 2523 3707 5102 7132 8467
1509 2561 3710 5214 7250 8508
1523 2708 3779 5220 7267 8641
1645 2876 3935 5861 7363 8744

DAY - DEER SERIES Dr No:149
1st Prize Rs.100000/- 263649
2nd Prize Rs.7000/- 42598
3rd Prize Rs.3500/-
16295 23688 27307 32005 37887
74197 93623 96470 98815 99173
4th Prize Rs.200/-
0775 1316 1877 2375 4058 4122 4853
7500 8775 9313
5th Prize Rs.100/-
1577 2121 2134 3044 3288 5542 5952
6110 6654 9118
6th Prize Rs.50/-
0262 1479 2941 4425 6490 7445 8605
0377 2027 3049 4506 6523 7457 8725
0478 2276 3147 4642 6598 7598 8798
0592 2281 3153 4704 6608 7662 8911
0620 2357 3184 4839 6664 7663 9430
0645 2384 3274 4875 6667 7680 9806
0670 2435 3356 5142 6762 7760 9825
0684 2450 3358 5193 6770 7836 9833
0980 2536 3463 5255 6889 7888 9836
1007 2557 3496 5735 7096 8115 9869
1204 2611 3556 5781 7150 8125
1216 2679 3977 5913 7178 8131
1239 2712 4059 6114 7227 8146
1244 2799 4263 6116 7262 8295
1428 2926 4274 6468 7361 8362

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:26/08/22

DAY - THANGAM SERIES Dr No:149
1st Prize Rs.100000/- 786514
2nd Prize Rs.7000/- 98545
3rd Prize Rs.3500/-
01843 14442 19428 50358 59266
68510 72705 73948 84723 87647
4th Prize Rs.200/-
0856 0946 3979 4021 4266 6209 7793
7862 9259 9615
5th Prize Rs.100/-
0110 2254 2639 2666 3376 7508 7612
7859 9104 9189
6th Prize Rs.50/-
0295 1484 3288 4641 5943 7565 8809
0342 1572 3719 4790 6124 7594 8852
0446 1780 3802 4954 6545 7674 8886
0495 1796 3858 5012 6644 7959 8889
0641 1805 3887 5018 6677 8113 8931
0689 1853 3952 5114 6687 8200 9029
0705 1869 4042 5407 6791 8251 9233
0834 1913 4237 5443 6826 8374 9318
0838 1922 4271 5561 6916 8478 9862
0872 2159 4358 5576 6990 8617 9924
0997 2332 4383 5623 7007 8680
1030 2449 4455 5691 7081 8715
1044 2763 4466 5719 7106 8727
1345 2775 4496 5818 7148 8734
1380 3146 4622 5926 7475 8777

DAY - VAIRAM SERIES Dr No:8
1st Prize Rs.50000/- 698478
2nd Prize Rs.7000/- 87856
3rd Prize Rs.3500/-
06016 22778 52280 54584 57621
62870 77748 78590 89715 94062
4th Prize Rs.200/-
0676 1583 2189 3937 4022 4557 4638
5455 6945 7984
5th Prize Rs.100/-
0029 0944 1890 2283 2730 3687 6408
6973 8306 9331
6th Prize Rs.50/-
0193 1066 2326 3835 4996 7755 8756
0230 1119 2371 4005 5048 7781 8864
0283 1137 2631 4020 5071 7940 8922
0329 1150 2706 4143 5249 7942 9107
0330 1154 2766 4150 5270 8049 9159
0482 1286 3101 4282 5460 8226 9203
0484 1409 3217 4432 5697 8344 9332
0525 1678 3232 4492 5871 8350 9712
0633 1724 3490 4662 6051 8454 9892
0845 1764 3627 4665 6161 8573 9961
0962 1781 3686 4761 6552 8594
1004 1873 3728 4827 6935 8636
1014 2004 3731 4851 7283 8701
1034 2131 3747 4903 7373 8710
1063 2313 3770 4986 7652 8720

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:26/08/22

DAY - NALLANERAM SERIES Dr No:149
1st Prize Rs.50000/- 977199
2nd Prize Rs.7000/- 59156
3rd Prize Rs.3500/-
04971 06743 11261 16336 24070
46531 61993 69369 82232 97195
4th Prize Rs.200/-
0112 1807 2958 2971 5632 6163 8153
8528 9042 9417
5th Prize Rs.100/-
0973 1829 2829 3503 4165 4418 4629
7040 9786 9893
6th Prize Rs.50/-
0074 1349 2270 3757 6324 7995 9109
0124 1359 2272 3827 6509 8015 9223
0206 1448 2453 3946 6573 8017 9249
0291 1469 2471 4120 6811 8110 9273
0405 1528 2698 4163 6966 8222 9572
0431 1603 2941 4290 7179 8323 9684
0473 1680 3033 4322 7180 8354 9752
0528 1703 3041 4354 7384 8406 9901
0606 1988 3328 4400 7405 8421 9932
0802 2074 3374 4989 7423 8870 9960
0827 2146 3556 4991 7426 8926
0849 2154 3560 5166 7440 8957
1142 2174 3573 5207 7483 9038
1276 2187 3749 5228 7712 9046
1326 2241 3750 5297 7896 9081

DAY - MANI SERIES Dr No:8
1st Prize Rs.50000/- 536974
2nd Prize Rs.7000/- 32594
3rd Prize Rs.3500/-
12143 29333 33696 42540 43989
47389 52951 69006 75924 83621
4th Prize Rs.200/-
0214 1310 1908 2188 3007 3304 4679
7730 7971 9160
5th Prize Rs.100/-
1039 2379 2941 3668 3771 3858 4351
5301 5806 8113
6th Prize Rs.50/-
0447 1687 2743 4110 4719 7050 8727
0477 1709 2872 4119 4789 7280 9080
0646 1765 2918 4131 4934 7294 9170
0718 1778 3147 4222 5089 7488 9380
0754 1799 3174 4229 5130 7657 9428
0948 1915 3493 4238 5250 7854 9483
1134 1931 3503 4243 5274 7860 9632
1145 2013 3654 4443 5463 8281 9651
1313 2215 3707 4466 5591 8330 9909
1318 2228 3710 4474 5839 8337 9990
1333 2329 3777 4506 5951 8373
1421 2375 3850 4540 5974 8381
1427 2503 3898 4541 6328 8417
1434 2508 3922 4657 6544 8504
1584 2577 4024 4711 6817 8605

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:26/08/22

DAY - KUMARAN SERIES Dr No:149
1st Prize Rs.50000/- 574807
2nd Prize Rs.7000/- 82151
3rd Prize Rs.3500/-
11342 16685 19767 37778 38705
45681 76267 88315 90651 92778
4th Prize Rs.200/-
2302 3137 3713 4844 6556 7528 7851
7897 9597 9850
5th Prize Rs.100/-
0099 2486 3293 5454 5640 5743 6026
6793 8487 9062
6th Prize Rs.50/-
0021 1480 3305 4657 6104 7459 9030
0151 1945 3314 4676 6365 7505 9084
0238 2056 3586 4811 6466 7513 9167
0276 2133 3707 4812 6471 7757 9286
0348 2295 3709 4822 6484 7809 9442
0454 2304 3714 4955 6491 7869 9454
0467 2451 3860 4995 6779 7899 9625
0600 2504 4043 5061 6863 8164 9777
0601 2631 4051 5247 7034 8472 9838
0759 2654 4127 5318 7092 8514 9988
0770 2775 4207 5350 7122 8527
1089 2821 4262 5549 7184 8622
1127 2988 4314 5573 7249 8665
1257 2999 4563 5649 7320 8723
1262 3251 4645 5667 7328 8788

DAY - VISHNU SERIES Dr No:149
1st Prize Rs.50000/- 742857
2nd Prize Rs.7000/- 37554
3rd Prize Rs.3500/-
11436 13022 21731 30175 37788
48356 61246 81493 97255 99877
4th Prize Rs.200/-
0613 1104 4229 4771 5995 6572 6970
7968 9252 9385
5th Prize Rs.100/-
0691 2485 3995 5163 5234 5553 5866
7287 8026 9857
6th Prize Rs.50/-
0043 0833 2970 4856 6337 8077 9659
0045 1041 3111 4998 6482 8117 9705
0074 1382 3187 5123 6683 8133 9722
0110 1507 3424 5125 6685 8232 9737
0121 1859 3789 5367 6719 8299 9745
0145 1879 3882 5472 6848 8395 9785
0200 2039 3907 5547 7025 8665 9831
0249 2126 3992 5611 7272 8756 9882
0310 2278 4070 5641 7328 8784 9921
0372 2521 4125 5721 7346 8884 9980
0423 2588 4261 5937 7416 9043
0578 2605 4281 6032 7537 9156
0631 2609 4341 6091 7553 9446
0766 2810 4409 6269 7650 9478
0805 2831 4419 6307 8010 9514

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:26/08/22

SWARNALAXMI SERIES Dr No:149
1st Prize Rs.50000/- 454811
2nd Prize Rs.7000/- 65990
3rd Prize Rs.3500/-
19489 21665 32698 43732 54197
65402 65818 76897 87761 98369
4th Prize Rs.200/-
0715 1478 1760 1848 2075 2319 3572
6353 9251 9819
5th Prize Rs.100/-
0083 2717 3487 3496 4158 4866 6020
6645 7216 8443
6th Prize Rs.50/-
0197 1376 2801 4143 5993 7551 9136
0202 1411 2866 4219 6016 7592 9239
0421 1521 2874 4552 6034 7860 9265
0444 1846 2970 4923 6044 7926 9314
0544 1973 2982 5165 6122 7951 9382
0723 2008 3312 5182 6351 8146 9384
0785 2219 3469 5188 6383 8226 9494
0927 2333 3484 5296 6534 8342 9552
1045 2378 3774 5314 6652 8358 9603
1139 2421 3854 5392 6778 8594 9791
1177 2436 3899 5399 6786 8685
1260 2505 3945 5512 6832 8734
1341 2539 3955 5779 7217 8861
1344 2681 4014 5811 7260 9008
1368 2773 4043 5966 7458 9074

DAY - LION SERIES Dr No:8
1st Prize Rs.50000/- 742710
2nd Prize Rs.7000/- 75650
3rd Prize Rs.3500/-
18286 29410 31645 42866 53441
64385 64959 75261 86581 97386
4th Prize Rs.200/-
1152 1611 2081 3092 3987 4231 4833
5067 8460 9865
5th Prize Rs.100/-
0704 0915 1439 1581 4320 5583 6883
7224 7885 9245
6th Prize Rs.50/-
0168 1725 3192 4973 6671 8553 9604
0245 1770 3303 5010 6789 8562 9668
0314 1775 3330 5038 6871 8653 9762
0334 1889 3366 5061 7077 8803 9826
0473 2038 3556 5122 7095 8828 9904
0541 2228 3606 5393 7348 8840 9916
0637 2817 3681 5414 7440 8851 9920
0919 2847 3776 5415 7949 8853 9922
1208 2881 3827 5418 7969 9038 9929
1264 2904 3911 5447 8043 9292 9995
1268 3050 4089 5577 8185 9294
1434 3052 4118 5811 8492 9377
1453 3058 4378 6011 8517 9437
1499 3062 4588 6270 8531 9445
1557 3160 4786 6337 8543 9479

# అనర్హత వేటు

≫ పరంగా తనకుతానుగానే కాంట్రాక్టులు కేటాయించుకోవడంతో ఆయన అనర్హతకు గురవుతున్నట్లు ఎన్నికల సంఘం అభిప్రాయపడింది. ఎన్నికలసంఘం సిఫారసులను ప్రస్తుతం గవర్నర్ బైస్ పరిశీలనచేస్తున్నారు. సత్వరమే నోటిఫికేషన్ వస్తుందని అంచనా. అయితే తన భవిష్యత్తు కార్యాచరణపై సోరెన్‌కూడా రాజ్యాంగ నిపుణులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. యుపిఎ పార్టీలన్నింటితోను సోరెన్ తన నివాసంలో సమావేశం ఏర్పాటుచేసారు. యుపిఎ పరంగా తమకు ఎమ్మెల్యేలున్నారని, మరో సారి సిఎం నివాసంలోనే సమావేశం అవుతున్నట్లు కాంగ్రెస్ ఎమ్మెల్యే పూర్ణిమ నీరజ్‌సింగ్ తెలిపారు. జార్ఖండ్ గవర్నర్ రమేష్ బైస్‌కూడా ఎన్నికలసంఘం అభిప్రాయాలను పరిశీలించిన తర్వాత ఒక నిర్ణయానికి రాగలమని, ప్రస్తుతం రెండురోజుల పాటు తాను ఎయిమ్స్ ఢిల్లీలో ఉన్నట్లు తెలిపారు. తాను రాజ్‌భవన్‌కువెళ్లిన తర్వాత పరిస్థితులను పూర్తిగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటానన్నారు. యుపిఎ కూటమిలో జార్ఖండ్ ముక్తిమోర్చా భాగస్వామిగానే కొనసాగుతోంది. 2024వరకూ సోరెన్ ముఖ్యమంత్రిగానే కొనసాగుతారని ప్రకటించింది. సోరెన్ కూడా తనకు ఎలాంట ఇసమాచారం ఇప్పటివరకూ రాలేదని, అవసరమైతే ఎన్నికలకు వెళతామని చెపుతున్నారు.

# నేడు నడ్డాతో హీరో నితిన్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు26:** తెలంగాణ పర్యటనకు వస్తున్న బిజెపి అధినాయకత్వం తెలుగు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నటులతో వరుసగా భేటీలు అవుతోంది. శనివారం పర్యటనకు రానున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో టాలీవుడ్‌కు చెందిన మరో హీరో నితిన్ భేటీ కానున్నారు. బిజెపి తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర పేరిట చేపట్టిన మూడో దశ యాత్ర శనివారం వరంగల్‌లో ముగియనుంది. ఈ సందర్భంగా హన్మకొండ ఆర్ట్స్ కాలేజీలో బిజెపి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. వరంగల్ సభలో పాల్గొన్న అనంతరం సాయంత్రం నడ్డా తిరిగి ఢిల్లీకి వెళ్లేందుకు శంషాబాద్ ఏయిర్‌పోర్టుకు చేరుకోనున్నారు. ఈ సమయంలోనే నడ్డాతో నితిన్ భేటీ కానున్నారు. వీరి భేటీ సమాచారంపై సినీ వర్గాల్లో ఇప్పటికే ఆసక్తికర చర్చ సాగుతోంది. గతవారం మునుగోడులో నిర్వహించిన బిజెపి బహిరంగ సభలో పాల్గొనేందుకు వచ్చిన ఆ పార్టీ అగ్రనేత, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా... టాలీవుడ్ యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే. దాదాపుగా అరగంటకు పైగా సాగిన ఈ భేటీలో జూనియర్ ఎన్టీఆర్‌తో అమిత్ షా ఏఏఅంశాలపై చర్చించారనే విషయం బయటకు రాకున్నా... ఈ భేటీపై ఇటు తెలంగాణతో పాటు అటు ఏపీలోనూ పెద్ద చర్చే సాగుతోంది.

# ఎడ్‌సెట్‌లో 96.84% అర్హత

≫ సాధించారు. పరీక్షకు హాజరైన బాలికల్లో 96.49 శాతం మంద అర్హత సాధించారు. ఈ ఏడాది ఎడ్‌సెట్‌లో ర్యాంక్‌ల ఆధారంగా వారు డిగ్రీలో పూర్తి చేసిన కోర్సు మేరకు సబ్జెక్టుల ఎంపిక ఉంటుంది.
మేడ్చల్‌జిల్లాకు చెందినఅభిషిఖ మహంతి 109.03 మార్కులతో మొదటి ర్యాంక్ సాధించగా.. రంగారెడ్డి జిల్లాకు చెందిన ఎం ఆంజనేయులు 107.86 మార్కులతో 2వ ర్యాంక్‌ను, మేడ్చల్ జిల్లాకు చెందిన ముఖేష్ 107.50 మార్కులతో 3వ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు.

# నేడు ప్రమాణం

≫73 రోజులుమాత్రమే ఉంటారు. సులభతర శైలిలో లిస్టింగ్‌చేయడం, పారదర్శకతను పెంపొందించడం తన ప్రాధాన్యతలుగా చెపుతున్నారు. అత్యవసర కేసుల విచారణను స్వేచ్ఛగా సంబంధిత కోర్టుల్లో విచారణచేసేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాజ్యాంగధర్మాసనాల్లో కేసులు లిస్టింగ్ చేసేసమయాల్లో జాగ్రత్తలుతీసుకుంటామని, ముగ్గురు న్యాయమూర్తులున్న బెంచ్‌లకు రిఫర్‌చేసే సమయంలో అప్రమత్తంగా ఉంటామ న్నారు.

# రాష్ట్రంలో తాజా కేసులు 290

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు26:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 290 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,33,521పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 21,198మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 3,72,95,079మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,27,154మంది కోలుకోగా (99.24శాతం) శుక్రవారం 450మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 2256కు చేరింది. శుక్రవారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 115కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# 'నై' గులాం

≫ యంత్రాంగాన్ని పూర్తిగా రద్దుచేయడంపై గులామ్‌నబీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసారు. పార్టీ యంత్రాంగాన్ని మొత్తం ఈ చర్యతో రాహుల్ దెబ్బతీసారని గులామ్‌నబీ వెల్లడించారు. ప్రస్తుతం రిమోట్‌కంట్రోల్ సంస్కృతి పార్టీనే కాకుండా యుపిఎను సైతం దెబ్బతీసిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ వృద్ధనేతగా పేరున్న గులామ్‌నబీ ఆజాద్ తనకు పార్టీతో ఉన్న 50ఏళ్ల అనుబంధాన్ని ఎంతో బాధతో తెంచుకుంటున్నట్లు తెలిపారు. పార్టీలోని సీనియర్లను పక్కనపెట్టడం, తనకు జరిగిన అవమానాలపై గులాంనబీ ఏకరువుపెట్టారు. 2013 జనవరినుంచి రాహుల్ గాంధీ పార్టీలో ప్రవేశించినప్పటినుంచి అందరు సీనియర్లు, అనుభవజ్ఞులైన నాయకులను పక్కనపెడుతూ వచ్చారని, కొత్త కోటరీని తయారుచేసుకుని అనుభవరాహిత్యంతో ఉన్న కోటరీ సాయంతోనే పార్టీని నిర్వీర్యంచేసారన్నారు. ఏకంగా ఆయన్ను పార్టీలో ఉపాధ్యక్షుడిగా నియమించడంతో అప్పటివరకూ పార్టీలో ఉన్న మొత్తం సంప్రదింపుల యంత్రాంగంమొత్తం శిధిలం చేసారనిఆరోపించారు. అందరు సీనియర్లు, అనుభవజ్ఞులైన నేతల స్థానంలో అనుభవరాహిత్యంతో ఉన్న నాయకులు పార్టీ వ్యవహారాలనునిర్వహించే స్థితికి వచ్చిందని పేర్కొన్నారు. యుపిఎ ప్రభుత్వంలో అమలయిన రిమోట్‌కంట్రోల్ విధానం ఇపుడు పార్టీకి కూడా అంటుకుందని అధ్యక్షురాలిగా మీరు కేవలం నామమాత్రపు నేతగానే ఉంటున్నారని, కీలక నిర్ణయాలన్నీ కూడా రాహుల్ గాంధీ లేదా ఆయన సెక్యూరిటీ గార్డులు చివరకు ఆయన పిఎలు కూడా తీసుకునే దుర్భరపరిస్థితులు దాపురించాయన్నారు. గాంధీల నాయకత్వంలో పార్టీ పతనంపై కూడా ఆజాద్ ధ్వజమెత్తారు. 2014లో మీ నాయకత్వంలోను, రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రెండు లోక్‌సభ ఎన్నికల్లో నష్టపోయిందని, ఇది పార్టీకి ఎంతో నష్టదాయకమని పేర్కొన్నారు. రానురాను కేంద్రంలో పార్టీ వైఖరికారణంగానే బిజెపికి ఛాన్స్ పెరిగిందని కొన్ని ప్రాంతీయ పార్టీలు కూడా రాష్ట్రాల్లో పుట్టుకువచ్చాయని అన్నారు. మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలోని యుపి ప్రభుత్వంలోకూడా రాహుల్ నిర్ణయాలపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసారు. పార్లమెంటులో ఆర్డినెన్స్ కాపీలను చించివేయడమే ఆయన రాజకీయ అపరిపక్వతకు, పరిణతిలేని రాజకీయాలకు నిదర్శనమని ఆజాద్ గుర్తుచేసారు. ఈ ఒక్కచర్యకారణంగానే 2014లో యుపి ప్రభుత్వం ఓటమి పాలవడానికి కారణం అయిందని, అదేతీరు ఇప్పటికీ కొనసాగిందని ఆజాద్ చెప్పుకొచ్చారు. తన రాజీనామా లేఖలో ఎక్కువశాతం రాహుల్‌గాంధీపైనే విమర్శనాస్త్రాలు సంధించేందుకువెచ్చించారు. తనతోపాటు మరో22 మంది తన రాజకీయ సహచరులు గాంధీకి లేఖరాసి సంస్కరణలు రావాల్సిందేనని సూచించామని, రాహుల్‌చుట్టు ఉన్నకోటరీ ఆయన్నే టార్గెట్ చేసిందని, తన సహచరుడు కపిల్ సిబాల్ ఇంటిని చుట్టుముట్టేందుకుసైతం దారితీసిందని ఆయన అన్నారు. పార్టీపరిస్థితి ఇపుడు పూర్వస్థితికి రాలేని దశలో ఉందని, రానున్న సంస్థాగత ఎన్నికలు ఒక ఫార్సు, ప్రహసనం వంటి వేనని కొట్టిపారేసారు. భారత్‌జోడో యాత్రకు ముందు నాయకత్వం ముందు దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌జోడో యాత్రను నిర్వహించాలని సూచించారు. 2014 ఎన్నికల్లో పార్టీ ఓటమికి రాహుల్ గాంధీ వైఖరే కారణమని పార్టీ అధ్యక్షపదవినుంచి తప్పుకోవడంలో కూడా రాహుల్ వైఖరి తనకు నచ్చలేదని ఆజాద్ చెప్పారు. ఇలాంటిపరిస్థితుల్లో ఇక పార్టీలో కొనసాగలేనని, తన 50 ఏళ్ల పార్టీ అనుబంధాన్ని ఎంతో బరువెక్కిన హృదయంతో తెంచుకోవాల్సి వస్తోందని, పార్టీలోని అన్ని పదవులతోపాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికిసైతం రాజీనామాచేస్తున్నట్లు అజాద్ వెల్లడించారు.

**ఇదెంతో దురదృష్టకరం: కాంగ్రెస్‌పార్టీ**

గులామ్‌నబీ ఆజాద్ రాజీనామా దురదృష్టకరమని, ఆయన రాజీనామచేసిన సమయం ఆయనకు అనువైనదేనని, పార్టీ మొత్తం బిజెపిని వివిధ అంశాలపై చుట్టుముడుతున్న తరుణంలో ఆజాద్ రాజీనామా చేయడం దురదృష్టకరమని ప్రకటించింది. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ఇతర బిజెపి ఆపరేషన్లకు వ్యతిరేకంగా పోరాటంచేస్తున్న దశలో ఆయన రాజీనామాచేయడం విచారకరమని పార్టీ వెల్లడించింది. మొత్తం సంస్థాగతంగా ధరల పెరుగుదల, నిరుద్యోగంపై ధ్వజమెత్తుతున్న తరుణంలో రాజీనామా ఎంతో బాధకలిగించిందని పార్టీ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి గులామ్‌నబీ అంటే ఎంతో గౌరవప్రపత్తులున్నాయని, పార్టీ ఆయనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేసి ఆయన తన స్వార్థపూరిత విషపూరిత వ్యక్తిగత విమర్శల దాడులుచేస్తున్నారని పార్టీప్రధానకార్యదర్శి జైరామ్ రమేష్ పేర్కొన్నారు.
గులామ్‌నబీ ఆజాద్ డిఎన్ఎను 'మోడీ'పై చేసుకున్నారని ఎద్దేవాచేసారు. మరికొందరు కాంగ్రెస్‌నేతలు అయితే జమ్ముకాశ్మీర్ అసెంబ్లీకి త్వరలో ఎన్నికలు జరుగుతున్నందున ఆజాద్ ప్రాంతీయ పార్టీని స్థాపించి ఆపార్టీనిబిజెపితో పొత్తులు ఏర్పాటుచేసుకుని కేంద్రపాలితప్రాంత అసెంబ్లీకి తొలిముఖ్యమంత్రి కావాలన్న లక్ష్యంతోనే ఇలా వ్యక్తిగత విమర్శలతో రాజీనామాలుచేస్తున్నారని ఆరోపించారు. జమ్ముకాశ్మీర్‌లో కాంగ్రెస్‌ప్రచార కమిటీ బాధ్యతలనుంచి తప్పుకున్న తర్వాత పార్టీకూడా ఆయన్ను సంప్రదించిన తర్వాతనే నిర్ణయం తీసుకున్నామని ప్రకటించింది.

# ఆత్మహత్య

≫కుటుంబసభ్యులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు... హయత్‌నగర్ డివిజన్ బంజారా కాలనీకి చెందిన కరంటోత్ లక్‌పతి కుమార్తె అక్షయ శాశ్వత్(13) రాఘవేంద్రకాలనీలోని శాంతినికేతన్ పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. గురువారం హోంవర్క్ చేయడంలేదని, అల్లరి చేస్తోందని చెబుతూ పాఠశాలలో టీచర్ అక్షయను క్లాస్‌రూం బయట నిల్చోబెట్టింది. దీనిని అవమానంగా భావించిన అక్షయ ఇంటికి వచ్చిన తరువాత గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పనులు ముగించుకుని ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు కూతురు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని గమనించి కన్నీరు మున్నీరుగా విలపించారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. టీచర్ మందలించిన కారణంగానే తన కూతురు ఆత్మహత్యకు పాల్పడిందని ఆరోపిస్తూ అక్షయ కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాల నాయ కులు శుక్రవారం పాఠశాల ముందు ఆందోళనకు దిగారు. పాఠశాల యాజ మాన్యం అక్షయ కుటుంబ సభ్యులతో సంప్రదిం పులు జరిపి న్యాయం జరిగేలా చూస్తామని హామీనివ్వడంతో వారు ఆందోళనను విరమించారు. అక్షయ కుటుంబ సభ్యుల ఫిర్యాదుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.



అక్షయ శాశ్వత్ (ఫైల్)

## వారం - వర్జ్యం

**27-8-2022 శనివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి మఖ
అమావాస్య మ.12-36; మఖ రా.8-34
వర్జ్యం ఉ.7-36 ల 9-19
తిరిగి వర్జ్యం తె.5-03 ల
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ఆకస్మిక ప్రయాణ సూచన.

**వృషభం:** సాహితీ సభల్లో పాల్గొంటారు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**మిథునం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. బ్యాంకు రుణాలు మంజూరు.

**కర్కాటకం:** విద్యార్థులకు శుభ యోగం. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**సింహం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ఖర్చులు ఉంటాయి.

**కన్య:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. మొండి బకాయిలు వసూలు.

**తుల:** ఎదురు చూస్తున్న ముఖ్య సమాచారం అందుకుంటారు. చిరు వ్యాపారులకు లాభం.

**వృశ్చికం:** వృత్తి వ్యాపారస్తులకు బాగుంటుంది. సాహస నిర్ణయాలు అమలు.

**ధనుస్సు:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. హోల్ సేల్ వ్యాపారులకు లాభం.

**మకరం:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**కుంభం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. విశేష వస్తువులు సమకూర్చుకుంటారు.

**మీనం:** చిరు వ్యాపారులకు లాభం. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## నేడు ఎడ్‌సెట్-2022 ఫలితాలు

### ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో సాయంత్రం విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో 2 సంవత్సరాల బీఈడీ కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2022పరీక్ష ఫలితాలను నేడు విడుదల చేయనున్నారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో సాయంత్రం 3.30 గంటలకు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ఫలితాలను విడుదల చేయనున్నారు. తెలంగాణతోపాటు.. ఆంధ్రప్రదేశ్‌లోనూ జులై 26న ఎడ్‌సెట్‌ను నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 83 శాతం మంది హాజరయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 38,091 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 31,578 మంది హాజరయ్యారు. పరీక్ష నిర్వహణ కోసం మొత్తం 39 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెలంగాణలో 37 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా ఏపీలోని కర్నూల్, విజయవాడలో మరో 2 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షను 3 సెషన్‌లలో నిర్వహించారు.

## 27,28 తేదీల్లో తెలంగాణలో భారీ వర్షాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు25:** రాష్ట్రంలో ఈనెల 29వ తేదీ వరకు ఉరుములు,మెరుపులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈనెల 27,28 తేదీల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాథమిక హెచ్చరిక జారీ చేసింది. వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం దక్షిణ జార్కండ్ పరిసర ప్రాంతాల్లో కొనసాగుతూ సగటు సముద్ర మట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తున విస్తరించి ఉన్నట్లు పేర్కొంది. అలాగే మరో ఆవర్తనం దక్షిణ అంతర్గత తమిళనాడు పరిసర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు విస్తరించిందని తెలిపింది. రాష్ట్రంలో పశ్చిమ,వాయువ్య దిశలనుంచి కిందిస్థాయి గాలులు వీస్తున్నాయని పేర్కొన్నది. దీని ప్రభావంతో ఈనెల 29 వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాగా గడిచిన 24 గంటల్లో వికారాబాద్ జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షం కురిసినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొన్నది.

## బిజెపిలో చేరిన ఎర్రబెల్లి ప్రదీప్‌రావు

### నడ్డా సమక్షంలో చేరిన పలువురు నేతలు

**హైదరాబాద్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** తెలంగాణ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోదరుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు బిజెపిలో చేరారు. ఢిల్లీలో బిజెపిజాతీయ అధ్యక్షులు జెపి నడ్డా సమక్షంలో ప్రదీప్‌రావు కాషాయ కండువా కప్పుకున్నారు. ప్రదీప్‌రావు వెంట రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్ చుగ్, సీనియర్ నేతలు గరికపాటి మోహన్‌రావులు సైతం ఉన్నారు. ఎర్రబెల్లి ప్రదీప్‌రావుతో పాటు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, విజయ్‌కుమార్, యోగానంద్ కొల్లూరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్‌రావు మాట్లాడుతూ తెలంగాణలో బిజెపిని అధికారం తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. తెలంగాణలో బిజెపి మంచి మూమెంట్ ఉందన్నారు. మోడి నేతృత్వంలో దేశానికి ప్రపంచ ఖ్యాతి గడిచిందన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సుప్రీం తీర్పు



**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న జన్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలపై జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణకు తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఐఎఎస్, ఐపీఎస్‌తో సంబంధం లేకుండా సామా న్య జర్నలిస్టులకు ఇండ్లు నిర్మించుకోవడానికి ఇండ్లు కేటాయించడానికి తీర్పు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయంలో ప్రగతిభవన్‌లో కేసీఆర్ అనేకసార్లు చర్చించి స్థలాల కేటాయింపుకు అనుకూల నిర్ణయం తీసుకున్నారు. ఇళ్ల స్థలాల కేటాయింపు సమస్య సుప్రీం కోర్టులో పెండింగ్ ఉండటంవల్ల ఇన్ని రోజులుగా ప్రభుత్వం పరిష్కరించలేకపోయిందన్నారు. ఇప్పుడు సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇవ్వడం వల్ల చాలా రోజులుగా తీరని సమస్యకు పరిష్కారం వచ్చిందన్నారు. భవిష్యత్తులో ఇప్పుడు రాష్ట్రంలోని అందరు జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాల కేటాయింపులో అడ్డంకులు తొలగి పోయాయన్నారు. ఇది తెలంగాణ ఉద్యమంలో పోరాడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం తరువాత తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్‌జర్నలిస్టుల, ఆ తరువాత ఏర్పడిన మీడియా అకాడమీ విజయంగా భావిస్తున్నామని అల్లం నారాయణ తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలోని పాత జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ స్థానంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వం మీడియా అకాడమీలో సుదీర్ఘ సంప్రదింపుల తర్వాత జర్నలిస్టు ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అధ్యక్షతన కొత్తకమిటీ ఏర్పడిందన్నారు. కమిటీ అధ్యక్షుడు క్రాంతి ముఖ్య మంత్రి కేసీఆర్, ఇతర ప్రముఖులతో చర్చలు, తరువాత అందరి సహకారాలతో ఇన్నాళ్లకు సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం అందరికీ సంతోషం కలిగించిందన్నారు.

## సింగరేణిలో జెఎం పోస్టులకు 4వ తేదీన రాత పరీక్ష

**హైదరాబాద్, అగస్టు 25, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాల భర్తీ కోసం సెప్టెంబర్ 4వ తేదీన రాత పరీక్ష జరగనుంది. ఈ రాత పరీక్షను పగడ్బందీగా నిర్వహించేందుకు సంస్థ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 177 పోస్టులకు గాను 1.02 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వీరిలో అర్హులైన వారికి ఈ నెల 28వ తేదీ నుండి ఆన్‌లైన్ లో హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తున్నారు. ఉద్యోగ నియామక ప్రక్రియ పూర్తి పారదర్శకంగాను, పగడ్బందీగాను ఉంటుందని అధికారుల స్పష్టం చేస్తున్నారు. అయితే ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించే మోసగాళ్ల వలలో చిక్కుకోవద్దని హెచ్చరిస్తున్నారు.

## రాత పరీక్ష అక్రమాల నేపథ్యంలో విద్యుత్ జెఎల్‌ఎం నియమకాల రద్దు

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) పరిధిలో ఇటీవల చేపట్టిన జూనియర్ లైన్‌మెన్ (జెఎల్ఎం) నియామకాలకు సంబంధించి జరిగిన రాత పరీక్షలో అక్రమాలు జరగడంతో వాటిని రద్దు చేస్తూ సంస్థ నిర్ణయించింది. ఎస్పీడీసీఎల్ పరిధిలో 1,000 జూనియర్ లైన్‌మెన్ పోస్టుల భర్తీ కోసం జులై 17న రాత పరీక్ష నిర్వహించారు. ఈ రాత పరీక్షకు సంబంధించి విద్యుత్ సంస్థలకు చెందిన కొందరు అధికారులు, ఉద్యోగులు, ఇతరులు ఉద్యోగాలను ఇప్పిస్తామని పలువురు అభ్యర్థుల నుండి భారీగా డబ్బు వసూలు చేశారు. ఈ నేపథ్యంలో పరీక్షా సమయంలో మాస్ కాపీయింగ్‌కు పాల్పడ్డారు. ఈ విధ:గా 181 మంది అభ్యర్థులకు పరీక్షా పత్రాలకు సంబంధించి జవాబులను చేరవేశారు. ఈ అక్రమాలు వెలుగులోకి రావడంతో దీనిపై కొందరు అభ్యర్థులు ఈ రాత పరీక్షను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. పోలీసుల విచారణలో ఈ అక్రమాలు జరిగినట్లు నిర్ధారణకావడంతో అవకతవకలకు పాల్పిడిన వివిధ తెలంగాణ విద్యుత్ సంస్థలకు సంబంధించిన అధికారులు, ఉద్యోగులను సస్పెండ్ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో రాత పరీక్షలో జరిగిన అక్రమాలు, అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు 1,000జూనియర్ లైన్‌మెన్ పోస్టుల నియామకాల ప్రక్రియను రద్దు చేసినట్లు ఎస్పీడీసీఎల్ సిఎండి రఘుమారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుల భర్తీ కోసం మరోసారి నోటిఫికేషన్ జారీ చేస్తామని వెల్లడించారు.

## 28న అర్బన్ ఫార్మింగ్‌పై శిక్షణ

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ఇంటి ఆవాసాలు, బాల్కనీలలో కూరగాయల పెంపకం మీద శిక్షణ ఇస్తున్నట్లు ఉద్యాన శాఖ తెలిపింది. ఈ శిక్షణను ఈ నెల 28వ తేదీన హైదరాబాద్ రెడ్‌హిల్స్‌లోని ఉద్యాన శాఖ శిక్షణా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో సంబంధిత అధికారులు తెలిపారు. ఈ శిక్షణలో నిపుణులచే మిద్దె తోటల సాగు గురించి, ప్రాథమిక అంశాలు, స్థల ఎంపిక, మొక్కల ఎంపిక, మట్టి మిశ్రమం తయారీ విధానం, విత్తనాల ఎంపిక, సేంద్రీయ ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్యం, సేంద్రీయ పద్ధతిలో చీడ,పీడల నివారణ గురించి విపులంగా శిక్షణ ఇవ్వబడుతుందని పేర్కొన్నారు.ఆసక్తి కలిగిన హైదరాబాద్, సికింద్రాబాద్ నగరవాసులు 9705384384వాట్సప్ నెంబర్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని,ఇందుకుఫీజురూ.100లుగానిర్ణయించినట్లుఅధికారులు వెల్లడించారు.




మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో పిఎం కిసాన్‌సమ్మాన్‌నిధి లబ్దిదారుల సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి

# కేంద్ర పథకాలకు రాష్ట్రం అడ్డు

### తెలంగాణకు రూ.2.5లక్షల కోట్లు: టిఆర్ఎస్ కమీషన్ల సర్కారు: కిసాన్‌సమ్మాన్‌నిధి రైతుల సదస్సులో కేంద్రమంత్రి జోషి

**ఘట్‌కేసర్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** కేంద్రం వివిధ పథకాల ద్వారా తెలంగాణ రా ష్ట్రానికి వేలకోట్ల రుపాయలు కేటాయిస్తున్నా సక్రమంగా అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు గనులశాఖ మంత్రి ప్రహ్లాద్ వెంకటేశ్ జోషి అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో బుధవారం సాయంత్రం జరిగిన పిఎం సమ్మాన్‌నిధి లబ్దిదారుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. భారతీయ జనతాపార్టీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రైతుల సదస్సులో కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. తెలంగాణ ప్రత్యేక ఏర్పాటు అయ్యాక గత 8 సంవత్సరాలుగా రూ.2.5 లక్షల కోట్లు కేంద్రం నుంచి ఇచ్చారని, పిఎం కిసాన్‌సమ్మాన్‌నిధి పథకం కింద 38 లక్షల మంది రైతుల ఖాతాలో నేరుగా కేంద్రం సంవత్సరానికి ఆరు వేయిల రుపాయాలు వేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు పేరుతో సమ్మాన్‌నిధి పథకాన్ని అమలు చేయకుండా రైతులకు నష్టం కల్గించేలా వ్యవహరిస్తుందన్నారు. పేద రైతుల కోసం పిఎం ఫసల్ భీమాయోజన ద్వారా రూ.530 కోట్లు పంటలభీమాకు కేటాయించిందని, ఆయూష్‌మాన్‌భారత్‌ను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నష్టం చేస్తుందన్నారు. కేంద్రం సౌభాగ్యయోజన ద్వారా 18,400 గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించిందని, గ్రామపంచాయతీలకు కేంద్రం నేరుగా నిధులు ఇస్తుండటంతో సీఎం కేసీఆర్ జీర్ణించుకోలేక ప్రధాని మోదీపై తప్పుడుఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రైల్వే లైన్ల అభివృద్ధికి యేటా వెయ్యికోట్ల రుపాయలు కేటాయిస్తున్నామని, జల్‌జీవన్‌మిషన్ 38.2 లక్షల నీటి కనెక్షన్లు ఇచ్చామని పేర్కొన్నారు. పీఎం మోదీ ప్రతిగ్రామానికి విద్యుత్, నీరు, రోడ్డు, గ్యాస్ ఉండాలనే ఉద్దేశ్యంతో అనేక పథకాలను అమలు చేస్తూ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. గరీబ్‌కళ్యాణ్‌యోజన ద్వారా పిడిఎస్‌లో 5 కిలోల చొప్పున ఉచిత బియ్యం ఇస్తుండగా టిఆర్ఎస్ సర్కారు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. కోవిడ్ సమయంలో దేశంలో 80 కోట్ల మందికి ఉచిత వ్యాక్సినేషన్ చేశారని, ప్రధానమంత్రి మోదీ ప్రజలకు అవినీతి రహిత పాలన అందిస్తున్నారని, ఇందిరా అవాజ్‌యోజన ద్వారా నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం, 95 వేల కిలోమీటర్ల జాతీయర హదారుల అభివృద్ధి, గతంలో కంటే అధికంగా 404 గిగాబైట్స్ విద్యుత్ ఉత్పాదన చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు చేయడం తన చేతగాని తనానికి నిదర్శనమన్నారు. ఈకార్యక్రమంలో కిసాన్‌మోర్చ ఇంచార్జ్ కేశవరెడ్డి, రాష్ట్ర పార్టీ ప్రధానకార్యదర్శి మాధవి, నాయకులు కొంపల్లి మోహన్‌రెడ్డి, ఎస్.మల్లారెడ్డి, మేడ్చల్ జిల్లా కిసాన్‌మోర్చ అధ్యక్షులు రాజిరెడ్డి, జిల్లా పార్టీ ప్రధానకార్యదర్శి తిరుమల్‌రెడ్డి, ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, ఎంపిటిసిలు కె.శోభారాణి, వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ జి.మహేశ్, మండలపార్టీ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు,మున్సిపల్ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, నాయకులు కాలేరు రామోజీ, అంజనేయులుగౌడ్, కంభం లక్ష్మారెడ్డి, అమరం మోహన్‌రెడ్డి, విజయలక్ష్మి,గుండ్ల బాల్‌రాజ్, అమరం మోహన్‌రెడ్డి, రామతీర్థ, ప్రభంజన్‌గౌడ్, శ్రీశైలం, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మజ్లిస్, టిఆర్ఎస్‌లపై ఎమ్మెల్యే రాజాసింగ్ ఆగ్రహం

### ఆయన అరెస్ట్‌తో గోషామహల్‌లో టెన్షన్..టెన్షన్

**హైదరాబాద్ (గోషామహల్), ఆగస్టు 25ప్రభాతవార్త:** నగరంలో మునావర్ ఫారూఖీ ప్రోగ్రామ్ జరగటానికి కారణం టిఆర్ఎస్,మజ్లిస్ పార్టీలేనని సెల్ఫీ వీడియోలో ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు.తాను వీడియో రిలీజ్ చేయడానికి కారణం మునావర్ పారుఖీనే అని స్పష్టం చేశారు.తాను కోర్టు ఆదేశాలు పాటించే వ్యక్తినన్నారు.మహమ్మద్ ప్రవక్తపై ఎలాంటి అనుచిత వాఖ్యాలు చేయలేదని చెప్పారు.హిందు ధర్మం కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధమన్నారు.హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందంటే అందుకు కారణం ఎంఐఎం,టిఆర్ఎస్‌నేతలేనని రాజాసింగ్ ఆరోపించారు.

**రాజాసింగ్ అరెస్ట్‌తో గోషామహల్ ఉద్రికత్త:** గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ్యులు టి.రాజాసింగ్‌పై పిడియాక్టు కేసు నమోదు చేసి చర్లపల్లి జైలుకు తరలించడంతో గోషామహల్ నియోజకవర్గంలోని బేగం బజార్,ఫీల్‌ఖానా,గౌలిగూడ,సిద్దింబర్‌బజార్, అప్జల్‌గంజ్ ప్రాంతాలల్లో వ్యాపారులు అభిమానులు ఆందోళన చేశారు. ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు గట్టి పోలీసు బందో బస్తును ఏర్పాటు చేశారు.అంతేకాకుండా రాజాసింగ్ ఇంటి వద్ద ఉద్రికత్తగా మారింది.పోలీసులు బలగాలను మోహరింప చేశారు.



## బిసి రిజర్వేషన్లపై అధ్యయనం: మధ్యప్రదేశ్‌లో పర్యటించిన బిసి కమిషన్



**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ల అంశంపై అధ్యయనం చేసేందుకుగాను మధ్యప్రదేశ్‌లో తెలంగాణ బిసి కమిషన్ పర్యటిస్తోంది. సుప్రీంకోర్టు మార్గదృకాల ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల శాతం స్థిరీకరిస్తూ, శాస్త్రీయ పద్దతులను అవలంబించే దిశగా మధ్యప్రదేశ్ సఫలీకృతమైంది. ఈ నేపథ్యంలో అక్కడ బిసి రిజర్వేషన్ల తీరుతెన్నులపై అధ్యయనం చేసేందుకు గాను జరుపుతున్న పర్యటనలో భాగంగా గురువారం భోపాల్‌లో ఒబిసి కమిషన్, బిసి సంక్షేమ శాఖ అధికారులతో ఛైర్మన్ వి కృష్ణమోహన్‌రావు నేతృత్వంలోని తెలంగాణ బిసి కమిషన్ సభ్యులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లకు సంబంధించి రూపొందించిన నివేదికల రూపకల్పనకు ముందు, తర్వాత ఎదురైన సమస్యలు, వాటిని అధిగమించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలపై చర్చించారు. అక్కడి రాష్ట్ర మహజన్ తొలి బిసి కమిషన్ నివేదికలోని సిఫారసులు ప్రస్తుత పరిస్థితులకు ఏ విధంగా ఉపయోగపడ్డాయో అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే బిసి రిజర్వేషన్ల సందర్భంగా వివిధ కేసులకు సంబంధించి ఇచ్చిన తీర్పులలోని అంశాలను గూర్చి న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరిపారు.

# హిండీస్ ల్యాబ్ ఎదుట ఆందోళన

**చిట్యాల రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** హిండీస్ ల్యాబ్ రసాయన పరిశ్రమ సంఘటనపై ప్రభుత్వం విచారణ జరపాలని, క్షతగాత్రులకు పరిశ్రమ యాజమాన్యం మెరుగైన వైద్యం అందించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు, పలు రాజకీయ పార్టీల నాయకులు పరిశ్రమ ఎదుట గురువారం ఆందోళన చేపట్టారు. పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టి తెరాస కార్మిక విభాగం మండల అధ్యక్షుడు కొలను సతీష్‌గౌడ్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి మేడి శంకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, పంది నరేష్, బిజెపి నాయకులు అనుమోజు రామాచారి, పర్యావరణ పరిరక్షణ వేదిక నాయకులు చీమల శ్రీనివాస్, గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షుడు బైకాని నాగరాజు యాదవ్, ఏర్పుల శ్రీశైలం, చిరగోని శ్రీను, గోలి సాయికిరణ్‌లతో పాటు పలువురిని అరెస్టు చేసి నార్కెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం విడుదల చేశారు. పరిశ్రమ ఆవరణలో ముగ్గురు సిఐలు ఆరుగురు ఎస్ఐలు, 50 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు నార్కెట్‌పల్లి సిఐ శివరాంరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఆందోళన కార్యక్రమాలు జరగకుండా జాతీయ రహదారి నుండి పిట్టంపల్లి వెళ్లే దారిలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు భద్రత కట్టుదిట్టం చేశారు. అనంతరం సిపిఎం, కాంగ్రెస్, బిజెపి నాయకులు వేర్వేరుగా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర నాయకులు తుమ్మల వీరారెడ్డి, జిట్ట నగేష్, నారబోయిన శ్రీనివాసులు, ఆరూరి శ్రీను, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, సర్పంచ్ సామిడి మోహన్‌రెడ్డి, బోయపల్లి వెంకన్న, పొట్లపల్లి నర్సింహ, రూపని లింగస్వామి, కూరెళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



నిరసనకారులను అరెస్టు చేసి డిసిఎంలో స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

# రోడెక్కిన గురుకుల వివాదాలు

### ఎలుకలు కరిచినా పట్టించుకోవడం లేదు, ఉడకని అన్నం, నీళ్ల చారు, వివిధ జిల్లాల్లో సంక్షేమ విద్యార్థుల ఆందోళనలు

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**సంక్షేమగురుకులాల్లో ఎలుకలు, ఉడికీ ఉడకని అన్నం, నీళ్ల చారు, సౌకర్యాలు లేకపోవడం వంటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వాటిని పరిష్కరించాలంటూ విదార్థులు రోడెక్కారు. రాష్ట్రంలోని కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలోని సంక్షేమ గురుకులాల్లో విద్యార్థులు ధర్నాలు నిర్వహించారు. రాష్ట్రంలోని కొత్తగూడెం జిల్లా కారేపల్లి మండలం గాంధీపురంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్టీ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు ఎలుకలతో ఇబ్బందులు, సౌకర్యాలు లేకపోవడం వంటి వాటిపై గురువారం ఆందోళనకు దిగారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు రోడ్డుపై ధర్నా చేశారు. పాఠశాల, కళాశాలలల్లో తమకు సరైన సౌకర్యాలులేవని ఈ సందర్భంగా విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలుకలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమని ఎలుకలు కరిచినా పట్టించుకునే నాథుడే లేరని వాపోయారు. పాఠశాలలో సరైన గదులు లేకపోవడం, భోజనంలో నాణ్యత లోపించడం వంటి వాటివల్ల తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. వీటితోపాటు, పాఠశాలకు ప్రహరీ గోడ లేదని, నీటి సౌకర్యం కూడా కరువైందని, ఇప్పటికైనా అధికారులు తమకు సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు ఆందోళనకు దిగారు. టిఫిన్ చేయకుండా హాస్టల్ గేటు ముందు బైఠాయించారు. ఎంపీ, ఎమ్మెల్యే పిల్లలైతేనే మంచి భోజనం పెడతారా అని ప్రశ్నించారు. ఈ బాలికల పాఠశాలలో దాదాపు 480 మంది విద్యార్థినులు విద్య నభ్యసిస్తున్నారు. అయితే హాస్టల్‌లో మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని విద్యార్థినులు ఆందోళనకు దిగారు.నీళ్ల చారు, ఉడకని అన్నం పెడుతున్నారని వాపో యారు. విద్యార్థుల కోసం విచ్చన 20 క్వింటాళ్ల బియ్యాన్ని అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ముఖ్యంగా హాస్టల్‌కు చెందిన వార్డెన్ భర్త,తమ్ముడు రాత్రి సమయాల్లో హాస్టల్‌కు వస్తున్నారని, ఎందుకు వస్తున్నారని వారిని అడిగితే ఈ విషయం బయటకు చెప్పే టీసీ ఇచ్చి పంపిస్తామని బెదిరిస్తున్నట్లు బాలికలు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే వారంలో ఒక్క రోజే గుడ్డు, పండ్లు ఇస్తున్నారని, అదేమంటే బెదిరింపులకు పాల్పడుతున్నారి వాపోయారు. తమకు న్యాయం జరిగేంత వరకూ అన్నం తినేది లేదని ధర్నా కొనసాగించారు. విద్యార్థినుల ఆందోళన గురించి సమాచారం అందుకున్న అదనపు కలెక్టర్ వచ్చి మాట్లాడారు. హాస్టల్ రికార్డులను పరిశీలించారు. సమస్యలను పరిష్కరిస్తామని, వార్డెన్‌పై కలెక్టర్‌కు నివేదికను ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో విద్యార్థినులు ఆందోళన విరమించారు.

## రాష్ట్రాన్ని అగ్నికి ఆహుతి చేద్దామనుకుంటున్నారా?

### ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ



**హైదరాబాద్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** బిజెపిపై ఎంఐఎం అధినేత,ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఫైర్‌అయ్యారు. మునుగోడు ఉపఎన్నిక కోసం ఆపార్టీ ఇంత బరితెగిం చాలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి తీరు ఇప్పుడే ఇలా ఉంటే సార్వత్రిక ఎన్నికల నాటికి పరిస్థితి ఎలా ఉంటుందని ప్రశ్నించారు. ఈ మేరకు ట్విట్టర్‌లో ట్వీట్ చేసిన అసదు ద్దీన్ రాష్ట్రాన్ని అగ్నికి ఆహుతి చేద్దామనుకుంటున్నారా? అంటూ నిలదీశారు. హైదరాబాద్‌లో దుకాణాలు,పాఠశాలలు మూయించి ప్రజలను ఇళ్లలోనుంచి బయటకు రాకుండా చేసి కర్ఫ్యూ సృష్టించాలని అనుకుంటు న్నారా? అని బిజెపి నేతలను అసదుద్దీన్ ప్రశ్నించారు. అల్లా దయతో ఇవన్నీ జరగకుండా ఉండాలని కోరుకుంటున్నారన్నారు.బిజెపి సృష్టిస్తున్న హింసా కాండ నుంచి రాష్ట్రం విముక్తి పొందాలని ఆశిద్దామంటూ అసదుద్దీన్ ట్వీట్ చేశారు.

## సెప్టెంబర్ 4 నుంచి 7 వరకు సిపిఐ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలు

### 800 మంది ప్రతినిధులతో శంషాబాద్‌లో నిర్వహణ

### పోస్టర్‌ను ఆవిష్కరించిన జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను సెప్టెంబర్ 4 నుంచి 7 వరకు నిర్వహించనున్నట్టు ఆ పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్దూమ్ భవన్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, సహాయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాల్మాకుల జంగయ్య, నాయకులు రవీంద్రచారి, ఉజ్జిని రత్నాకర్‌రావు, చందు నాయక్, పర్వతాలు, ప్రభులింగం, ఫామీద తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ సీపీఐ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను సెప్టెంబర్ 4 నుంచి 7 వరకు శంషాబాద్ పట్టణంలో జగనున్నాయని తెలిపారు. 4న పట్టణంలో వేలాది మంది బహిరంగ సభను నిర్వహించనున్నట్టు తెలిపారు. సెప్టెంబర్ 5 నుంచి 7 వరకు ప్రతినిధుల సభ ఉంటుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 800 మంది ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. మహాసభల్లో పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణ, మతోన్మాద శక్తుల ఆగడాలు, కేంద్ర, రాష్ట్ర ప్రజావ్యతిరేక విధానాలపై చర్చించనున్నట్టు నారాయణ తెలిపారు.

## ఇద్దరు రైతుల ఆత్మహత్య

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇద్దరు రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. సిద్దిపేట్ జిల్లా అక్కన్నపేట్ మండలం గౌరవెల్లిలో రైతు జి శ్రీకాంత్ (23) పురుగుల మందు తాగారు.10 ఎకరాల కౌలు వ్యవసాయం చేస్తూ పెట్టుబడుల కోసం అందినకాడల్లా అప్పులు చేశారు. ఈ విధంగా వ్యవసాయం నిమిత్తం 30 లక్షల రూపాయల వరకూ అప్పులు తీసుకుచ్చారు. వ్యవసాయం కలిసి రాక, పంటలు దెబ్బతిని దిగుబడి సరిగ్గా రాక తెచ్చిన అప్పు లు తీర్చే మార్గం కనిపించక పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అలాగే దౌల్తాబాద్ మండలం దీంపాపల్లిలో రామచంద్రారెడ్డి (40) అనే రైతు వ్యవసాయం నిమిత్తం 3లక్షల రూపాయల వరకూ అప్పులు చేశారు. దిగుబడులు సక్రమంగా రాక, అప్పులు తీరే అవకాశం లేక బావిలో దూకి బలవన్మరణానికి పాల్పడ్డారు.

## గాయపడిన కార్మికుల ఆరోగ్యం నిలకడ

**చిట్యాల రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** చిట్యాల మండల పరిధిలోని వెలిమినేడు గ్రామ శివారులో గల హిండీస్ ల్యాబ్ రసాయన పరిశ్రమలో బుధవారం సాయంత్రం రియాక్టర్ పేలిన ఘటనలో ఏడుగురు కార్మికులు గాయపడిన విషయం పాఠకులకు విదితమే. ప్రమాదం జరిగిన ప్రొడక్షన్ డి బ్లాక్‌లో మొత్తం 8మంది కార్మికులు పనిచేస్తుండగా ఈ ఘటనలో ఏడుగురు కార్మికులు గాయపడ్డారు.వీరిలో బీహార్‌రాష్ట్రానికి చెందిన హెల్పర్ ఎండి వహీద్, ఝార్ఖండ్ రాష్ట్రానికి చెందిన హెల్పర్ మోహన్ లోహార, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హెల్పర్ రాజ్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన డి బ్లాక్ ఇంచార్జి వెంకటరాంరెడ్డిలను నార్కెట్‌పల్లి కామినేని ఆసుపత్రిలో చికిత్స అందించగా మరో ముగ్గురు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్లాంట్ మేనేజర్ లక్ష్మారెడ్డి, ఝార్ఖండ్‌కు చెందిన హెల్పర్ బల్‌దేవ్, కర్ణాటకకు చెందిన హెల్పర్ శుభంల పరిస్థితి విషమంగా ఉండడంతో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించిచికిత్స అందిస్తున్నారు. గాయపడిన ఏడుగురిలో ప్రస్తుతం నార్కెట్‌పల్లి కామినేనిలో చికిత్స పొందిన నలుగురు కోలుకొన్నారని పరిశ్రమ ప్రతినిధి జనార్ధన్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణారెడ్డిలు తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (LA) విభాగము

**ఫారం-VII**

**డిక్లరేషన్**

(రూల్ 25 యొక్క ఉప రూల్ (I) మరియు చట్టము-30/2013 యొక్క విభాగము 19(I)ను చూడగలరు)

గెజిట్ నెం.119/2022 తేది: 01.08.2022.
నెం. G/14/2022 తేది: 01.08.2022.

నాగర్‌కర్నూల్ జిల్లా, బిజినేపల్లి మండలం, లింగసానిపల్లె గ్రామంలో గల ఎ॥ 3.35గుం॥ విస్తీర్ణం గల భూములు ప్రజాహిత కార్యములకు అనగా పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం క్రింద యేదుల్ల నుండి వట్టెం రిజర్వాయరు వరకు టన్నెల్ వేయుటకు అవసరమైయు న్నవని తెలంగాణ ప్రభుత్వము/కలెక్టరు వారు భావించుచున్నారు.

కావున నాగర్‌కర్నూలు జిల్లా, బిజినేపల్లి మండలం, లింగసానిపల్లె గ్రామంలో ఉన్న ఎ॥3.35 గుం॥లు అనగా 1.25 హెక్టార్ల గుం॥లకు కొద్ది హెచ్చులతో గల ప్రామాణికంగా గల భూములు ఈ దిగువ పేర్కొనబడిన విధంగా సేకరించబడనున్నవి.

యేదుల్ల నుండి వట్టెం రిజర్వాయరు వరకు టన్నెల్

గ్రామం : లింగసానిపల్లె మండలం : బిజినేపల్లి

| క్ర.సం. | సర్వే నెం. | టైటిల్ రకం | భూమి రకం | సేకరణ క్రింద విస్తీర్ణం (ఎకరాల్లో) ఎ. గుంటలు | పట్టాదారు పేరు తండ్రి/భర్త పేరుతో సహా | సరిహద్దులు | | | | చెట్లు | నిర్మాణములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉ | ద | తూ | ప | | |
| 1 | 61 | మెట్ట | పట్టా | 0.10 | బి. కాశమ్మ భర్త : మానయ్య | 62 | 59 | 63 | 55 | లేదు | లేదు |
| 2 | 61 | మెట్ట | పట్టా | 0.09 | బి. మైసన్న తండ్రి : ఎల్లన్న | 62 | 59 | 63 | 55 | లేదు | లేదు |
| 3 | 61 | మెట్ట | పట్టా | 0.03 | బి. బొజమ్మ భర్త : గోపాల్ | 62 | 59 | 63 | 55 | లేదు | లేదు |
| 4 | 61 | మెట్ట | పట్టా | 0.02 | బి. బాల్‌రాజు తండ్రి : లక్ష్మయ్య | 62 | 59 | 63 | 55 | లేదు | లేదు |
| 5 | 61 | మెట్ట | పట్టా | 0.01 | బి. నరసింహ తండ్రి : నాగయ్య | 62 | 59 | 63 | 55 | లేదు | లేదు |
| 6 | 61 | మెట్ట | పట్టా | 0.01 | బి. అంజనేయులు తండ్రి : నాగయ్య | 62 | 59 | 63 | 55 | లేదు | లేదు |
| 7 | 61 | మెట్ట | పట్టా | 0.02 | బి. నర్సమ్మ భర్త : దిన్నవెంకటయ్య | 62 | 59 | 63 | 55 | లేదు | లేదు |
| మొత్తం | | | | 0.28 | | | | | | | |
| 8 | 55 | మెట్ట | అస్సైన్డ్ | 0.20 | [illegible] తండ్రి : శంతయ్య | 56 | 54 | 47 | 95 | లేదు | లేదు |
| 9 | 55 | మెట్ట | అస్సైన్డ్ | 1.25 | బి. నాగరాజు తండ్రి : నాగయ్య పట్టాదారుపేరు బాలం కిష్టయ్య తండ్రి : తిమ్మయ్య వారసులు మరియు బి.నాగరాజు[illegible] | 56 | 54 | 47 | 95 | లేదు | లేదు |
| మొత్తం | | | | 2.05 | | | | | | | |
| 10 | 62 | మెట్ట | పట్టా | 0.20 ½ | మిర్యాల చంద్రశేఖర్ తండ్రి : జగనాథం | 70 | 61 | 63 | 55 | లేదు | లేదు |
| 11 | 62 | మెట్ట | పట్టా | 0.20 ½ | మిర్యాల శ్రీనివాసులు తండ్రి : అంజనేయులు | 70 | 61 | 63 | 55 | లేదు | లేదు |
| పూర్తి మొత్తం | | | | 1.01 | | | | | | | |
| 12 | 63 | మెట్ట | పట్టా | 0.01 | బీసం తిరుపతయ్య తండ్రి : హనుమంతు | 64 | 63 | 60 | 62 | లేదు | లేదు |
| పూర్తి మొత్తం | | | | 3.35 | | | | | | | |

ఈ డిక్లరేషను చట్టం యొక్క 30/2013లో తెలుపబడిన విధంగా ఆసక్తి గల వ్యక్తుల నుండి అభ్యంతరములను విన్న మీదట జారీ చేయబడినది. ఇట్టి భూసేకరణ ద్వారా పునరావాస మరియు పునరావాసం పొందగోరు కుటుంబాలు లేనట్లుగా గుర్తింపబడినది. వీటి సమగ్ర వివరాలు దిగువన ఇవ్వబడినవి.

గ్రామము - నిల్ మండలం : నిల్ జిల్లా - నిల్ ప్రదేశం - నిల్

ఇట్టి భూములలో బొగ్గు, ఇనుప ఖనిజము, సున్న లేదా ఇతర ఖనిజములు త్రవ్వి తీయదగినవి లేదా తొలగింపవలసినవి ప్రాజెక్టు నిర్మాణ దశలో అవసరం లేదని తెలుపబడుచున్నవి.

భూముల యొక్క ప్లానును భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల అధికారి, కల్వకుర్తి వారి కార్యాలయంలో అన్ని పని దినాలలో పని వేళలందు తనిఖీ నిమిత్తం ఉంచబడినది.

ప్రతిపాదించబడిన భూసేకరణ ద్వారా కుటుంబాలు కూడా తరలింపబడుట లేదు. కావున, పునరావాస మరియు పునరావాస పథకం అవసరం లేదు.

సం/- ప్రత్యేక ఉప కలెక్టరు LA PRLIS యూనిట్-II & రెవిన్యూ డివిజనల్ అధికారి, కల్వకుర్తి
సం/- అదనపు కలెక్టర్, (రెవిన్యూ) నాగర్‌కర్నూల్
సం/-జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR.NO: 346/LA/PP/Advt/Pub/2022-23

## స్కిల్ డెవలప్ మెంట్ కుంభ కోణంలో కీలక నిందితుల అరెస్ట్

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో కీలక నిందితులను ఢిల్లీలో సీఐడీ అధికా రులు అరెస్ట్ చేసారు. నిందితులను ట్రాన్సిస్ట్ వారెంటుపై విజయవాడ సీఐడీ కోర్టుకు హాజరుపర్చారు.

వార్త

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.

-రామకృష్ణ పరమహంస

# ‘ధరణి’ తిప్పలు తప్పించరా?

భూముల రికార్డు పక్కాగా నిర్వహించడంతోపాటు భూమి బదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులు చేసి భూయజమానులకు హక్కుపత్రం ఇవ్వడానికి భరోసా కల్పించడాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కొత్త రెవెన్యూచట్టం ఇంకా బాలారిష్టాల నుంచి బయటపడలేకపోతున్నది. ఫలితంగా తెలంగాణవ్యాప్తంగా ఎంతోమంది భూయజమానులు పడ్డ ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. కార్యాలయాల చుట్టూ నెలలకొద్దీ తిరుగుతున్నా సమస్యలకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందో? ఎవరు పరిష్కరిస్తారో? తెలియని మీమాంసంలో కొట్టుకమిట్టాడుతున్నారు. దీనిని ఆసరాగా తీసుకొని కొందరు దళారులు, మరికొందరు అవినీతి అధికారులు వేలాది రూపాయలు లంచాలు వసూలు చేసుకుంటున్నారు. వాస్తవంగా రెవెన్యూశాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టి పూర్తిపారదర్శకంతో కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టిన ధరణిపోర్టల్ సమస్యల వలయంగా మారుతున్నది. దీని విషయంలో ప్రభుత్వానికి ఎన్నో విజ్ఞప్తులు అందాయి. ప్రజాప్రతినిధుల దగ్గరకు కూడా ఎందరో రైతులు తమగోడును వెల్లబోసుకున్నారు. ప్రజాప్రతినిధులు నిస్సహాయస్థితిలో ఉన్నారు. అయితే ఈ సమస్యలు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి తీసుకోవాల్సిన చర్యల గూర్చి సూచనలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం కమిటీని నియమించింది. జూన్ 14వ తేదీన మెదక్‌జిల్లా ములుగు గ్రామంలో రాష్ట్ర ఆర్థికమంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు పలువురు ఉన్నతాధికారులు రైతులతో సమావేశం అయ్యారు. సమస్యలపై సమగ్రంగా చర్చించి దరఖాస్తు తీసుకున్నారు. మొత్తం గ్రామం నుండి ఆ ఒక్క రోజులో 270వరకు దరఖాస్తులు వచ్చాయి. వాటిని సమగ్రంగా పరిశీలించి ఉన్నతస్థాయిలో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆతర్వాత కొన్ని సమస్యలు మాత్రమే పరిష్కరించినట్లు గ్రామస్తులు చెప్తున్నారు. సంస్కరణలు, చట్టాలు ఎన్ని తెచ్చినా అవి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. కష్టనష్టాలు సమగ్రంగా అధ్యయనం చేసి ఆచరణకు సాధ్యమవుతుందా? అందుకు తగిన సిబ్బంది ఉందా? వారికి ఆ నైపుణ్యం ఉందా? తదితర అంశాలు పరిగణనలోకి తీసుకొని చట్టాలుచేయాలి. అంతేకాదు వీటివల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలున్నాయా? అయితే వాటిని ఎవరు, ఎలా పరిష్కరించాలి? తదితర కోణాల్లో కూడా ఆలోచించాలి. కానీ చట్టం తెచ్చేముందు రాబోయే సమస్యల గురించి అంతగా పట్టించుకున్నట్లు కన్పించదు. రెవెన్యూ రికార్డుల విషయంలో ఆదినుంచి భూ యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇప్పుడే కాదు గత పాలకులు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో సవరణలకు శ్రీకారం చుట్టారు. కానీ సమస్యలు పెరుగుతున్నాయేతప్ప తగ్గలేదని చెప్పొచ్చు. దశాబ్దాల తరబడి వేలాది కేసులు న్యాయస్థానాల్లో కొనసాగుతున్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన ధరణిపోర్టల్ చట్టం రికార్డుపరంగా ఎంతో ఉపయోగకరంగా కన్పిస్తున్నా ఆచరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాస్తవంగా భూముల విషయంలో నిజాంకాలం నుండి పటిష్టమైన చట్టాలు లేవనే చెప్పొచ్చు. తెలంగాణ ప్రాంతంలో 1936 నుంచి రికార్డ్స్ ఆఫ్ రైట్స్ నిర్వహించడం ప్రారంభించారు. నైజాం పరిపాలనలో హక్కుల రికార్డుల నిర్వహణ కోసం భూమి హక్కుల రికార్డు చట్టం, 1346 ఫస్లీ రూపొందించారు. ఆ తర్వాత హైదరాబాద్ రాష్ట్రంలో భూహక్కుల రికార్డు రెగ్యులేషన్, 1358 ఫస్లీ పేరుతో మరోచట్టాన్ని తెచ్చారు. ఇలా ఎన్నో మార్పులు చేర్పులు చేస్తూ 1971లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భూమి హక్కులు, పట్టాదారు పాసుపుస్తకాలు చేశారు. ఇన్ని చేసినా ఖచ్చితమైన రికార్డులు తయారు చేయలేకపోయారనే చెప్పొచ్చు. అందుకే ఇప్పటికీ దేవుళ్ల భూములతోసహా వేలాది ఎకరాలు ఆక్రమణలకు గురైనా ఏమీచేయలేని నిస్సహాయకస్థితి. శాసనసభలో కూడా ఎన్నోసార్లు ఈ విషయం చర్చకువచ్చింది. అధికారంలో పార్టీలు మారినప్పుడు వారి ఆలోచనాధోరణి మారినప్పుడల్లా చట్టాల్లో మార్పులు చేసుకుంటూపోతున్నారే తప్పకానీ ఇప్పటికీ ఏకేటగిరిలో ఎంత భూమిఉంది? ప్రభుత్వ భూమి ఎంత? అటవీ భూములు ఎన్ని? అవి ఎవరి ఆధీనంలో ఉన్నాయి? తదితర స్పష్టమైన లెక్కలు ప్రభుత్వం వద్ద లేవనే చెప్పొచ్చు. పోడు భూముల సమస్య రావణ కాష్టంలాగా రగులుతూనే ఉన్నది. ఘర్షణలు జరుగుతున్నాయి. ఆందోళనలకు దిగుతున్నారు. కానీ అతీగతీ లేకుండాపోతున్నది. మొత్తానికి అస్తవ్యస్తంగా ఉన్న భూరికార్డుల హక్కులను పటిష్టం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త రెవెన్యూ చట్టం ఆహ్వానించదగిందే. భూరికార్డు నిర్వహణలో అధునాతనమైన పరిజ్ఞానాన్ని వినియోగించి పట్టాదారు పాసుపుస్తకాల జారీలో జాప్యాన్ని నివారించడం, భూ పరిపాలనలో అవినీతిని నిర్మూలించడమే లక్ష్యంగా ఈ చట్టాన్ని తీసుకువచ్చిన మాట వాస్తవమే కావచ్చు. ఏకగావక్ష విధానం ద్వారా భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ పట్టాల జారీ అన్నీ ఒకేరోజు, ఒకే కార్యాలయంలో జరిగేలా నిబంధనలు, చట్టంలో రూపొందించారు. ఇవి తప్పులు లేకుండా పొరపాట్లు జరగకుండా అమలైతే రైతులకు ఎంతోమేలు జరుగుతుంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అలా లేదు. చిన్న పొరపాటుకు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సివస్తుంది. కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం పట్ల గ్రామాల్లో ఉన్న రైతులకు అంతగా అవగాహన లేకపోవడం కూడా దళారులకు కల్పతరువుగా మారింది. ఇప్పటికైనా పాలకులు ఈవిషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను తెప్పించుకోగలిగితే నిజాలు తెలుస్తాయి.



కోరకుండానే పరులను కష్టాల్లో ఆదుకోవడం ఉత్తముల స్వభావం.

సిసి కోల్టన్



డబ్బుతో ఏమైనా చేయగలం అనుకునేవాళ్లు డబ్బుకోసం ఏమైనా చేస్తారు.

మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### అవినీతికి కళ్లెం వేయాలి

సార్వత్రిక ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు తెలిపే చిర, చర ఆస్తుల వివరాలకు, వాస్తవ వివరాలకు అసలు పొంతన ఉండటంలేదు. రెండు, మూడు సార్లు ఎమ్మెల్యే ఎంపిగా గెలిచిన నాయకులు వేలకోట్ల ఆస్తులు వ్యాపారాలు ఉన్న నామపత్రాల్లో మాత్రం కేవలం లక్షల్లో మాత్రమే ఆస్తులు ఉన్నాయి అని చూపిస్తున్నారు. అధికారులువీటినిగుడ్డిగా నమోదు చేస్తున్నారు. ఇది ముమ్మాటికీ ప్రజలను మోసం చేయడమే. ఎన్నికల నామినేషన్ సమయంలో వెల్లడించని ఆస్తులను ఆదాయ పన్ను అధికారుల ద్వారా ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తర్వాతే అభ్యర్థిత్వం ఖరారు చేయాలి. ప్రతీఅభ్యర్థి ఇంటికి వెళ్లి క్షేత్రస్థాయిలో ఆస్తులవివరాలు పరిశీలించాలి. గెలిచిన ప్రతీ నాయకుని ఆస్తులు వివరాలు నమోదు చేసి పదవీ కాలం తరువాత ఎంతమేరకు ఆస్తులు పెరిగాయి అన్నది కూడా ప్రభుత్వ పరిశీలనలోఉండాలి. ఎన్నికల్లో గెలిచి అవినీతి ద్వారా కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్న నాయకులను శాశ్వతంగా ఎన్నికలకు అనర్హులుగా ప్రకటించాలి.

-సాలీనా రామారావు, హైదరాబాద్

### ధూమపానానికి దూరంగా ఉండాలి

భూమిలో పండే పొగాకుభూమిని కలుషితం చేయడంతోపాటు ప్రజల ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తుంది. మనదేశంలో ఊపిరితిత్తుల కేన్సర్‌కి ప్రధాన కారణం పొగాకు ఉత్పత్తులవినియోగమేనని వైద్య ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. 90శాతం ఊపిరితిత్తుల కేన్సర్‌కు కారణం సిగరేట్ తాగడమే. ఇటీవల ఎక్కడ చూసినా పొగతాగరాదు అనే నోటీసు బోర్డు కన్పిస్తుంది. సినిమా హాళ్లల్లో కూడా ఇదేరకపు బోర్డులు కన్పిస్తున్నాయి. అలాగే బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడకూడదు. ఇవి కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యాయి. అమలు మాత్రం ఎక్కడా జరగడం లేదు. కరోనా వైరస్ ప్రధానంగా ఊపిరితిత్తులపైనే తన ప్రతాపాన్ని చూపిస్తుంది.

-యం.రాంప్రదీప్, తిరువూరు

### నేతలు ఆదర్శంగా ఉండాలి

ఇటీవలి కాలంలో ప్రజాజీవనంలో ఉన్న కొంత మంది నేతల వ్యవహారశైలి చాలాఎబ్బెట్టుగా ఉంటోంది. నాకు కోడిపందాలు అలవాటు, నాకు క్యాసినో అలవాటు, నాకు పేకాట ఇష్టం, నాకు క్రికెట్ బెట్టింగ్‌లు వ్యసనం అంటూ నర్మగర్భంగా చెబుతున్నారు. ఈ క్రీడలు, పదాలు చట్టవిరుద్ధం. మనం వీటికి దూరంగా ఉండాలి అన్న స్పృహ కూడా లేకుండాపోవడం విచారకరం.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### నాగరికత లేని నగర జీవితాలు

చరిత్రలో నాగరికత మారుపేరు భారతదేశం అని చరిత్రకారులు చెప్పేవారు. ఇందుకుఉదాహరణహారప్ప, మజుందారోలో దొరికిన కట్టడాలు, భారతదేశం మంచి నాగరికత కూడుకున్నది. కానీ నేడునగరాల్లో నివసిస్తున్న వారుకేవలం ఆదాయమే పరమావధిగా ఆలోచించడంజరుగుతుంది. విలాసవంతమైన జీవితాలకు అలవాటుపడి కుటుంబ బంధం మరిచి నగర ప్రజలు తమ ఉనికిని మరచి ప్రవర్తించడం చూస్తే దేశం ఎటువైపు పోతుందో తెలియని పరిస్థితి. పిల్లలు ఇంగ్లీష్‌లో మాట్లాడితే గొప్ప, మాతృభాషలోమాట్లాడితే నామోషీగా ప్రవరిస్తున్నారు. డబ్బు, హోదాను చూసిమాత్రమే స్నేహ, బంధుసంబంధాలు పెరుగుతున్నాయి. మానవ సంబంధాలను ప్రాధాన్యత ఇవ్వడం మరచిపోతున్నారు. కార్పొరేట్ స్కూల్, కాలేజ్‌లలో చదివిన పిల్లలు నాగరికులుఅని భ్రమించే తల్లిదండ్రులు కూడా ఉన్నారు. ప్రభుత్వాలు ఆర్థిక అసమానతలు లేని వ్యవస్థ కోసం ప్రయత్నించాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి!

ఇటీవలి కాలంలో రాజకీయనేతలు అయిన దానికి కాని దానికి కులాల ప్రస్తావన తీసుకువస్తున్నారు. ఈ కులాల కుంపట్లు ఎంతవరకు వచ్చాయంటే సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఖాతాలు సృష్టించి పరస్పర కుల దూషణలతో సందేశాలను పంపడం, ఇందుకు కొంతమంది సినిమాహీరోల అభిమానులుగా నటిస్తూ కులభావజాలంతో రెచ్చగొట్టే సందేశాలు పంపించడం ఓ వికృత క్రీడగా మార్చారు. ఈ కులజాడ్యాన్ని రాజకీయ పార్టీలకు ఆపాదించి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. వారిని కొన్ని రాజకీయ పార్టీలు కాంట్రాక్టు పద్ధతిపై నియమించుకుని సేవలు పొందుతున్నాయి. ఈ పరంపరలో నేతలు అభివృద్ధి అంశాన్ని అటకెక్కించి కులాల అంశాన్ని ఎగదోస్తున్నారు. ఇలాంటి పోకడలు సమాజానికి చాలా హానికరం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### చిట్‌ఫండ్స్ మోసాలు అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ చిట్‌ఫండ్స్ మోసాలు శృతిమించిపోతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్ని చిట్‌ఫండ్స్ సంస్థలు ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుండి చిట్టీలు వేయించుకుని ప్రతీ నెలా చిటీ డబ్బులు తీసుకుని చిటీ పూర్తి అయిన తర్వాత కూడా చిటీల డబ్బులు ఇవ్వకపోవడంతో వారునరకయాతనపడుతూ ఆయాచిట్‌ఫండ్స్ సంస్థలు ముందు ధర్నాలు, గొడవ చేస్తున్న సందర్భాలు ఎక్కువగా ఉంటున్నాయి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రగతి ఫలాలు దక్కేదెవరికి?

**మన పాలకులకు అనాదిగా సంపన్నుల పట్ల గల మమకారానికి నిలువెత్తు నిదర్శనం. అదే సమయంలో సామాన్యుల పట్ల వారికి గల చిత్తశుద్ధికి కొలబద్ధ. దేశ పారిశ్రామిక ప్రగతికి పునాదులు అయిన ప్రభుత్వరంగ సంస్థలు నిస్సంకోచంగా ఏ కొందరిపాలో గావించడం సంపద కేంద్రీకృతం కావడం కాదా? పాలకుండ లాంటి వాటిని పరులపాలు గావించడం కాదా? జనవాళి ఎప్పటికప్పుడు పాలకులపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయడం కాదా? ఇది అత్యంత బాధతారాహిత్యంగా మిగలదా? జవాబుదారీతనం లోపించడం తెలుపదా? అంతపెద్ద ప్రభుత్వం, భారీ యంత్రాంగం వగైరాలు సమిష్టిగా చేయలేని దాన్ని కొందరు వ్యక్తులు చేయగల రనుకోవడం స్వీయ అసమర్థతను ప్రదర్శించటం కాదా? సంపద సృష్టి సమస్త వనరుల సద్వినియోగం, సమిష్టి కృషి వల్లనేసాధ్యం. వనరులన్నీ అందరికీ చెందినవి. వాటి వినియోగ ఫలాలుఅందరికీ దక్కాలి.**

బి. లలితానంద ప్రసాద్

ఆజాదీకా అమృతోత్సవం సంబరాలు ఘనంగా జరిగాయి. ఇవి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. ఈప్రత్యేక సందర్భంగా పుంఖానుపుంఖాలుగా వ్యాసాలు, వ్యాఖ్యలు, విశ్లేషణలు వచ్చాయి. అన్నింటా గత వైభవం ప్రస్తావన ఉన్నంతగా వాస్తవ ప్రస్తావనలు లేకుండటం గమనార్హం. అన్నింటికీ మించి రాజకీయ ప్రస్తావనలు ఉన్నట్లుగా ఆర్థిక అంశాలు లేకపోవడం విచారకరం. నిజానికి ఆర్థిక స్వతంత్ర్యం లేనిదే రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం లేదని మహాత్ముడి లాంటి వారుచెప్పింది అక్షరాలా నిజం. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటే మనం మరీ మురిసిపోవలసిందంతగా ఏమీ లేదు. గత శతాబ్దం చివరి వరకూ ఎదుర్కొన్న విదేశీ మారక నిల్వల సమస్యలు, లండన్లో బంగారం తాకట్టుపెట్టి విడిపించడం, ఆహారపదార్థాలపై అరవయ్యో దశకంలో అమెరికాపై ఆధారపడటం లాంటివి నుండి కోవిడ్-19 సంక్షోభం, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా సరఫరా గొలుసుల అడ్డంకులధిగమించే ప్రయత్నం లాంటివి సామాన్యమైనవి ఏమీ కావు. అదే సమయంలో ప్రస్తుతం మనదేశం అంతర్జాతీయ ప్రామాణిక సూచికల్లో అట్టడుగున తలసరి ఆదాయంలో 130గా జీవన ప్రమాణంలో 133గా, పిల్లలు పాఠశాలలో గడిపే సంవత్సరాల్లో 137గా ఉండటం మనదేశం వాస్తవస్థాయికి, స్థితికి అద్దం పడుతుంది. ఇతరేతర సూచికల్లోనూ అట్టడుగునుండడం శోచనీయం. స్వాతంత్ర్యానంతరం నుండి ఏడున్నర దశాబ్దాలలో గణనీయంగా వివిధ రంగాల్లో ప్రగతి సాధించినట్లుగా ఆయా గణాంకా వివరాలు నిరూపిస్తున్నవి. ఆ స్ఫూర్తితో ముందుకు సాగాలి. అయితే ఈ సాధించిన ప్రగతి ఫలాలు ఎవరి చేతుల్లో చేరాయి? అవి ఎవరికీ ఎంతవరకు అందాయి? అని ఆత్మపరిశీలన చేసుకుంటే ఈ సమస్తం ఏ కొందరికో అత్యధికంగా దక్కాయి. సాధించిన ప్రగతి ఫలాలన్నీ ఎంతగా కేంద్రీకృతమయ్యాయో తెలుపుతాయి. 1961లో మనదేశంలో ఒక శాతం సంపన్నుల వద్ద 11.9 శాతం దేశ సంపద పోగుపడగా 2020 నాటికల్లా అది 42.5 శాతానికి పెరిగిపోయింది. నైట్‌ఫ్రాస్ట్ వెల్త్ రిపోర్టుప్రకారం 2021లో మనదేశం ప్రపంచ బిలియనీర్లలో చైనా, అమెరికాల తర్వాత మూడోస్థానంలో ఉంది. ఈ కరోనా కాలంలోనే ఈ కుబేరులు 145 మంది సంపద 11 శాతం పెరిగింది. ఇది ఆసియా పసిఫిక్ ప్రాంతంలో అత్యధికం. ఆక్స్ఫామ్ 2022 రిపోర్టు ప్రకారం మన బిలియనీర్ల సంపద కోవిడ్-19 కాలంలో రెట్టింపయింది. వీరిలో తొలిపదిమంది సంపద దేశంలో పిల్లలందరికీ ఇరవైఐదు సంవత్సరాల పాటు పాఠశాల, ఉన్నత విద్య అవసరాలను తీర్చగలదు. ఇవేకాక బ్రిటిష్ కాలం నాటికీ ఇప్పటికీ సంపద పెరుగుదల అసమానతలు ఎంతగా ఉన్నాయో 1922-2014కు సంబంధించి ఫ్రెంచ్ ఆర్థికవేత్తలు థామస్ పికేటి, లూకాస్ ఛాన్సు, 2017లో సంయుక్తంగా ప్రచురించిన పరిశోధన పత్రంలో వెల్లడించారు. నానాటికీ తీసికట్టు నాగంబొట్లుఅన్నట్లు ఇప్పుడు పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. ఆక్స్‌ఫామ్ ఇండియా 2022 ప్రకారం దేశంలో మహాసంపన్న 98మంది కుబేరుల ఆస్తుల విలువ 65వేలఏడు వందల కోట్ల డాలర్లు. ఇది దేశ జనాభాలో 40 శాతం అంటే 55 కోట్లమంది ప్రజల సమస్త ఆస్తుల విలువతో సమానం. 2021లో భారతీయ బిలియనీర్లసంఖ్య 39శాతం పెరిగింది. కరోనా మహమ్మారి ప్రారంభదశలోనే మనదేశంలో 80శాతం కుటుంబాల ఆదాయం తగ్గిపోయింది. పది శాతం శ్రీమంతుల చేతుల్లో 54 శాతం సంపద ఉండేది. అది ఇప్పుడు 80 శాతానికి పెరిగింది. అట్టడుగు నుండి పైవారి మధ్య అంతరం అంతకంతకు మరింత పెరిగింది. పేదలు, నిరుపేదలు, దిగువ, ఎగువ మధ్యతరగతి అందరి ఉమ్మడి సంపద ప్రస్తుతం 14శాతం మాత్రమే. పొట్టకూటి కోసం రెక్కలు అమ్ముకుంటున్న వారిసంఖ్య 90కోట్లు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగాల్లో పనిచేయువారు రెండు కోట్లు మాత్రమే. రైతులు, గ్రామీణ కార్మికులు నానాటికీ వ్యవసాయరంగాన్ని వదిలి పట్టణాల దారిపడుతున్నారు. మన పాలకులకు సంపన్నుల పట్ల అపారమైన ప్రేమ, అంతులేని అనురాగం, ఎడతెగని ఆత్మీయ అనుబంధం. దాన్నిఎప్పుడూ దాచుకోరు. ఇందుకు దాఖలాలనేకం. మచ్చుకి ఇక్కడి పన్నులను పరిశీలిస్తే మనదేశంలో వ్యక్తిగత ఆదాయంపై 30 శాతం పన్ను కాగా ఇతర సంపన్న దేశాలలో ఇది 45 నుండి 64 శాతం వరకు ఉంది. కార్పొరేట్ ఆదాయంపై మనం వసూలు చేసేది 22 శాతం. కాగా సంపన్నదేశాల్లో 19 నుండి 30 శాతం మేరకు. వారసత్వ ఆస్తులపై పన్ను మన దేశంలో అసలే లేదు. సంపన్న దేశాల్లో 15 శాతం నుంచి 55 శాతం మేరకు విధిస్తున్నారు. ఇదంతా మన జీడీపిలో ప్రతిబింబిస్తోంది. పన్నుల రూపంలోని మన స్థూల దేశీయోత్పత్తిలో వాటా 17.87 శాతం కాగా సంపన్నదేశాల్లో వారి జిడిపిలో ఇదే 24 నుండి 47 శాతం మేరకు ఉంది. ఈ వివరాలు మన పాలకులకు అనాదిగా సంపన్నుల పట్ల గల మమకారానికి నిలువెత్తు నిదర్శనం. అదే సమయంలో సామాన్యుల పట్ల వారికి గల చిత్తశుద్ధికి కొలబద్ధ. దేశ పారిశ్రామిక ప్రగతికి పునాదులు అయిన ప్రభుత్వరంగ సంస్థలు నిస్సంకోచంగా ఏ కొందరిపాలో గావించడం సంపద కేంద్రీకృతం కావడం కాదా? పాలకుండ లాంటి వాటిని పరులపాలు గావించడం కాదా? జనవాళి ఎప్పటికప్పుడు పాలకులపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయడం కాదా? ఇది అత్యంత బాధతారాహిత్యంగా మిగలదా? జవాబుదారీతనం లోపించడం తెలుపదా? అంతపెద్ద ప్రభుత్వం, భారీ యంత్రాంగం వగైరాలు సమిష్టిగా చేయలేని దాన్ని కొందరు వ్యక్తులు చేయగల రనుకోవడం స్వీయ అసమర్థతను ప్రదర్శించటం కాదా? సంపద సృష్టి సమస్త వనరుల సద్వినియోగం, సమిష్టి కృషి వల్లనేసాధ్యం. వనరులన్నీ అందరికీ చెందినవి. వాటి వినియోగ ఫలాలుఅందరికీ దక్కాలి. సమంగా పూర్తిగాకాకున్నా వీలైనంతగా అసమానతలు తొలగించేటట్లుగా ఉండాలి. మన రాజ్యాంగం ఇదే హామీ ఇస్తోంది. అధికరణ 39 సి ద్వారా సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా. అలాగే వ్యక్తుల మధ్య ఆదాయ అసమానతలు తగ్గించాలని అధికరణ 38-2 చెబుతోంది. కానీ ఇంతకాలం జరిగింది. ఇంకా జరుగుతోంది, ఇకముందు జరగబోయేది అందుకు పూర్తిగా భిన్నం. సేద్యం సంపద జీవనాధారం. దానికి వేదన మిగిల్చరాదు. పైన పేర్కొన్న ఆయా గణాంక వివరాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నవి. వీటిలో మార్పురాకుంటే, తేకుంటే ఇలాంటివి, ఇంకా ఎలాంటి ఉత్సవాలయినా నిరర్థకం. అవి పరవంచనతోపాటు ఆత్మవంచన కూడా అవుతుంది. మనది లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామ్య రాజ్యాంగం. సౌభ్రాతృత్వం, చట్టబద్ధపాలన, అస్పృశ్యతా నివారణ, సకల పౌరులకు సమాన అవకాశాలు, దేశసిరిసంపదల్లో ప్రతిఒక్కరికి భాగస్వామ్యం లాంటివి దీనిలో సమున్నత లక్ష్యాలు. ఇవి ఎంతవరకు నెరవేరుతున్నాయో? ఏదిశగా పయనిస్తున్నాయో పై వివరాల్లో ప్రస్ఫుటమవుతుంది. కనీసం ఈ స్వాతంత్ర్య వజ్రోత్సవ సందర్భంగా వాటిని ప్రాతిపదికగా తీసుకుని సమస్త అపసవ్య, అధ్వాన్న స్థితిగతులను సరిదిద్దుకుని ప్రగతి ఫలాలు అందరికీ దక్కునట్లు, రాజ్యాంగ ఆకాంక్షలు నెరవేరేలా రాజ్యాంగం సాక్షిగా ప్రమాణం చేసిన, దాన్ని అన్ని విధాలా కాపాడాల్సిన బాధ్యులంతా నిరంతరం నిజాయితీగా తగు చర్యలు, సత్వరం చేపట్టాలని ప్రజలంతా ఆశతో ఎప్పటిలా నిరీక్షిస్తున్నారు. ●

# మహిళా సాధికారతకు కృషి చేయాలి

కామిడి సతీష్‌రెడ్డి

మహిళలకు ఓటు హక్కు ఇచ్చే ప్రకటనపై యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా 1920వ సంవత్సరంలో రాజ్యాంగంలోని 19వ సవరణ ద్వారా తీర్మానం చేసింది. సంవత్సరంలో అప్పటి అమెరికా విదేశాంగ కార్యదర్శి అయిన బైబ్రిడ్జ్ కోల్బీ అమెరికా మహిళలకు రాజ్యాంగపరమైన ఓటుహక్కును ఇచ్చే ప్రకటనలపై సంతకం చేసిన రోజు జ్ఞాపకార్థంగా ఆగస్టు 26తేదీని మహిళా సమానత్వం దినోత్సవంగా తీసుకున్నారు. ఈ సంవత్సరంలో దేశవ్యాప్తంగా సమ్మె చేశారు. 1971లో సమానత్వం కోసం పోరాటాలు చేశారు. 1973లో మహిళల సమాన హక్కులు, సమస్యలపై పోరాటాలు కొనసాగుతున్న సందర్భంలో న్యూయార్క్‌కు చెందిన కాంగ్రెస్ మహిళ బెల్లా అబ్జుగ్ ఆగస్టు 26 మహిళ సమానత్వ దినం జరుపుకొనుటకు తీర్మానం ప్రవేశపెట్టగా అప్పటిఅమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ ప్రకటన విడుదల చేశాడు. అలా 1973లో అమెరికా కాంగ్రెస్ ఆమోదం తెలిపిన తర్వాత మొట్టమొదటిసారిగా సమానత్వ దినాన్ని జరుపుకున్నారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా మద్రాస్ రాష్ట్రం మహిళలకు ఎన్నికల్లో ఓటుహక్కును మంజూరు చేసింది. స్వాతంత్ర్యానంతరం మన రాజ్యాంగంలోని ఆర్టికల్ 326లో ప్రస్తావించబడిన విధంగా 1950లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మహిళలకు ఓటు హక్కు కల్పించబడింది. ప్రపంచంలో జరిగిన కొన్ని సర్వేల ఆధారంగా రాజకీయాల్లో మహిళల ప్రాధాన్యత తక్కువగానే ఉంది. పార్లమెంట్‌లో మహిళా ప్రాతినిధ్యం విషయంలో భారతదేశం ప్రపంచంలో 20వస్థానంలో ఉంది. మహిళా అధ్యక్షులుగా ఎన్నుకొన్న దేశాలను గమనిస్తే గ్రేట్‌బిటన్, జర్మనీ, ఇజ్రాయిల్, భారత్, డెన్మార్క్ వంటి మరికొన్ని దేశాలు మహిళా అధ్యక్షులను ఎన్నుకున్నాయి. కానీ అమెరికా ఇప్పటివరకు మహిళలను అధ్యక్షులుగా ఎన్నుకోలేదు. మహిళల హక్కుల సాధన కోసం రోసా పార్క్స్, ఎలియనోర్ రూజ్వెల్ట్, మేరీక్యూరీ, జేన్‌గుడాల్ ఇలాంటి మహిళలు సమాజంలో పురుషులు, మహిళలు సమానమని పోరాటం చేశారు. మహిళల ఓటు హక్కు కోసం కాకుండా, విద్య, ఉపాధి అవకాశాల కోసం, రాజకీయాల్లో నిర్వహించడం కోసం పోరాటం చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేసే మహిళలు కోరుకుంటున్న సమస్యలు, అణచివేత, హింసకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందనిఅన్నారు. ఎందుకోసం ఆగస్టు 26 మహిళా దినోత్సవం సందర్భంగా సెమినార్లు, వర్క్‌షాపులు, సదస్సులు నిర్వహిస్తారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళలను గుర్తించడం కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం, బాలికా దినోత్సవం, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశిష్టసేవలు అందించిన మార్గరెట్ థాచర్,




మాక్సిన్‌కింగ్, మలాల యూసఫ్‌జాయ్ లాంటి నేతలు చరిత్రను, ఝాన్సీలక్ష్మీబాయి లాంటి వీర వనితలు, సావిత్రిబాయి ఫూలే వంటి సంఘసంస్కర్తలు, పి.టి ఉష లాంటి క్రీడాకారులు, ఇందిరాగాంధీ లాంటి రాజకీయ నేతల చరిత్ర గురించి నేటితరం మహిళలకు ఆయా వేదికల ద్వారా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయాలతోపాటు మహిళలకు అన్నిరంగాల్లో అవకాశం కల్పిస్తే దేశం పురోగమిస్తుంది అని చెప్పవచ్చును. వివక్షత లేని సమాజాన్ని నిర్మించాలి. చట్టసభల్లో మహిళలకు తగిన రిజర్వేషన్లు కల్పించాలనే ఆలోచన ప్రతిపాదనపై అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మహిళా రిజర్వేషన్‌కు సంబంధించిన బిల్లును 2014లోనే రాజ్యసభ ఆమోదం తెలిపినా, ఆ వెంటనే 15వ లోక్‌సభ రద్దుకావడంతో బిల్లు ఆమోదం పొందలేదు. దేశ జనాభాలో 50 శాతం ఉన్న మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వేదకాలం నుండి ఇక మహిళలను సమానంగా చూసే సంస్కృతి మన దేశానిది. అలాంటిది స్వతంత్రం వచ్చి 74 సంవత్సరాలు గడిచినా మహిళలు ఇంకా వెనుకబడే ఉన్నారు. సమాజంలో కుమార్తె కన్నా, కుమారునికి ప్రాధాన్యం ఇచ్చే పద్ధతులు మార్చుకోవాల్సిన అవసరం ఉంది. శిశుహత్యలు, భ్రూణహత్యలు, అత్యాచారాలు, వరకట్న వేధింపులు లాంటి దురాచారాలు రూపుమాపినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని చెప్పవచ్చు. అలాగే ఈ మధ్య హిందూ కుటుంబం ఆస్తిలో కొడుకులతోపాటు, కూతళ్లకు సమాన హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం హర్షించదగ్గ విషయం. హిందూ వారసత్వ సవరణ చట్టం 2005కు ముందు తండ్రి మరణించిన కూడా కూతురికి ఆ హక్కులు దక్కుతాయని స్పష్టం చేసింది. పాకిస్థాన్‌లో విద్యకోసం పోరాటం చేసిన గొప్పవ్యక్తి నోబెల్ బహుమతి గ్రహీత న్యాయవాది, మలాల యూసఫ్‌జాయ్ మాటల్లో ప్రపంచం మొత్తం నిశ్శబ్దంగా ఉన్నప్పుడు ఒక స్వరంకూడా శక్తివంతమవుతుందని అన్నారు. అందుకే సమాజం నుండి స్త్రీ, పురుషుల వివక్షత లేకుండా చూసినప్పుడే మహిళా సాధికారత సాధ్యం అవుతుందని ఆ దిశగా ప్రభుత్వాలు వారికి అవకాశాలు ఇవ్వాలని పలువురు శాస్త్రవేత్తలు, తత్వవేత్తలు వివిధ సందర్భాల్లో అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. మహిళలను చైతన్యవంతం చేయడానికి ఈ మధ్య తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో అధికారంలో ఉన్న మహిళల స్థానంలో భర్తల పెత్తనం, వారి బంధుగనం కూడా ప్రత్యక్షంగా సమావేశాల్లో పాల్గొనకూడదని పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీచేయడం హర్షించదగ్గ విషయం అని చెప్పవచ్చు. అయితే నేను ఏరంగంలో తీసిపోననే విధంగా అవకాశాలు కల్పించాలి. వారిని అన్ని రంగాల్లో భాగస్వాములను చేసినప్పుడే మహిళా సమానత్వం దినోత్సవ సార్థకత అవుతుంది. ●

# సుస్థిర అభివృద్ధిపై దృష్టిసారించాలి!

డాక్టర్ యం. సురేష్‌బాబు

ఐక్యరాజ్యసమితికి చెందిన ఆర్థికసామాజిక మండలి ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి రాజకీయ వేదిక ప్రతి సంవత్సరం జులై నెలలో ఎనిమిది రోజులపాటు సమావేశమవుతుంది. ఈ సమావేశాల్లో సభ్యదేశాలు సమర్పించే స్వచ్ఛంద జాతీయసమీక్ష నివేదికలు కీలకపాత్ర పోషిస్తాయి. ప్రగతిపై సమీక్ష, 2030 అజెండా, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను అమలు చేయడానికి ఈ సమీక్షా నివేదికలు ఎంతో దోహదపడతాయి. ఆయా దేశాల ఆధ్వర్యంలో సమర్పించే ఈ సమీక్షలన్నీ స్వచ్ఛందమైనవే. వివిధ దేశాలు తమ అనుభవాలను, విజయాలను, తాము ఎదుర్కొన్న సవాళ్లను, నేర్చుకున్న పాఠాలను పరస్పరం పంచుకునేందుకు ఈ సమీక్షలు రూపొందిస్తారు. ఏదైనా ఒక దేశానికి సంబంధించిన స్వచ్ఛంద జాతీయసమీక్షా నివేదిక తయారీ ప్రక్రియ వివిధ వర్గాల భాగస్వామి వేదికగా ఉపయోగపడుతుంది. భారతదేశం తన తొలి నివేదిక 2017లో సమర్పించింది. సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ రిపోర్టు 2022 లేదా సస్టయినబుల్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ 2022లో భారతదేశం 121వస్థానంలో నిలిచింది. ఈ ఇండెక్స్‌లో దేశాలు 100కి స్కోర్‌తో ర్యాంక్ చేయబడ్డాయి. భారతదేశం స్కోర్ 60.03 గత సంవత్సరం భారతదేశం ర్యాంక్ 117. ఇండెక్స్ 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించే దిశగా దేశం మొత్తం పురోగతిని కొలుస్తుంది. ఇండెక్స్‌లో ఫిన్‌లాండ్ అగ్రస్థానంలో ఉంది. దక్షిణాసియా దేశాలలో పూర్తి దిగువన భారత్ చేరింది. పొరుగు దేశం పాకిస్థాన్ మనకంటే ఒక్క ర్యాంకు ముందు ఉన్నది. ఈ ర్యాంకింగ్‌లో మొదటి ఐదు దేశాలు ఫిన్లాండ్, స్వీడన్, డెన్మార్క్, జర్మనీ, బెల్జియం. ఈ 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను 2030 ఎజెండాలో భాగంగా సెప్టెంబర్ 2015లో యుఎన్ జనరల్ అసెంబ్లీ ఆమోదించింది. ప్రపంచాన్ని మార్చడానికి 17 స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు పేదరికం వద్దు, శూన్య ఆకలి, మంచిఆరోగ్యం, శ్రేయస్సు, నాణ్యమైన విద్య, స్త్రీపురుష సమానత్వం, పరిశుభ్రమైన నీరు, పారిశుద్ధ్యం, సరసమైన, స్వచ్ఛమైన శక్తి, ఆర్థికవృద్ధి, పరిశ్రమ ఆవిష్కరణ, మౌలిక సదుపాయాలు, తగ్గిన అసమానతలు, స్థిరమైన నగరాలు, సంఘాలు, బాధ్యతాయుతమైన వినియోగం, ఉత్పత్తి, వాతావరణ చర్య, నీటికింద జీవితం భూమిపై జీవితం, శాంతి, న్యాయం, బలమైన సంస్థలు, లక్ష్యాన్ని సాధించడానికి భాగస్వామ్యాలు. సుస్థిర అభివృద్ధిపై భారతదేశానికి సంబంధించిన స్వచ్ఛంద జాతీయ సమీక్షను నీతిఆయోగ్ సమర్పించింది. 2022వ సంవత్సరానికి సంబంధించిన ఈ సమీక్షను ఐక్యరాజ్యసమితికి చెందిన ఉన్నతస్థాయి జాతీయ వేదికపై నీతి ఆయోగ్ సమర్పించింది.



సుస్థిర అభివృద్ధికి సంబంధించిన 17లక్ష్యాల సాధనకు తీసుకోవలసిన తదుపరి చర్యలు, సమీక్ష కోసం ఈ సమీక్షను ఆవిష్కరించారు. 2022 జులై 10న మొదలైన ఈ సమావేశం జులై 16వరకూ జరిగింది. ఈ సమావేశంలో 47 సభ్యదేశాలు పాల్గొని తమ సమీక్షా నివేదికలను సమర్పించారు. భారతదేశం రెండవసారి 2020వ సంవత్సరంలో స్వచ్ఛంద జాతీయ సమీక్షా నివేదికను సమర్పించింది. భారత్‌తోపాటు రెండవసారి పాల్గొంటున్న బంగ్లాదేశ్, జార్జియా, కెన్యా, మొరాకో, నేపాల్, నైగర్, నైజీరియా, ఉగాండా వంటి దేశాలతో కలసి తన సమీక్షా నివేదికను సమర్పించింది. ఈ నివేదిక సమర్పణలో భాగంగా ఒక లఘు చలన చిత్రాన్ని కూడా ప్రదర్శించారు. రెండవ స్వచ్ఛంద జాతీయ సమీక్ష నివేదికలో పొందుపరిచే అంశాలతో ఈ లఘుచిత్రాన్ని రూపొందించారు. సమావేశం ప్రారంభంలో నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ కొవిడ్ వైరస్ సవాళ్లను ఎదుర్కొనేందుకు పోరాటం సాగిస్తున్న అన్నిదేశాలకు తాము సంఘీభావం ప్రకటిస్తున్నట్లు చెప్పారు. కోవిడ్ మహమ్మారి విసిరిన సవాలును ఎదుర్కొనేందుకు ఆత్మనిర్భర్ భారత్ పథకం కింద భారత్ చేపట్టిన కార్యక్రమంలో కీలక అంశాలను ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. ఈ నివేదిక రూపకల్పనలో స్థానిక పరిపాలన సంస్థలు, నీతి ఆయోగ్ ప్రమేయం కల్పించింది. పౌర సమాజ సంఘాలు, స్థానిక సంఘాలు, ప్రైవేట్‌రంగం ప్రతినిధులు, దయనీయమైన స్థితిలో ఉన్న పేదవర్గాలకు కూడా ప్రమేయం కల్పించారు. ఈ ప్రక్రియలో భాగంగా భారత్‌లోని ఐక్యరాజ్యసమితి సంస్థ ప్రతినిధులకు, పౌరసమాజ సంస్థలకు నీతి ఆయోగ్ భాగస్వామ్యం కల్పించింది. మన నేతల మాటల్లో అభివృద్ధి ఎప్పుడూ ఆకాశానికి పరుగులు తీస్తూనే ఉంటుంది. కానీ సగానికిపైగా దేశం అర్ధాకలితో అలమటిస్తూ ఉంటుంది. మన వార్షికాదాయం పెరుగుదల ప్రపంచ దేశాలను అబ్బురపరుస్తూ ఉంటుంది. అయినా దేశంలోయువతకు ఉపాధి అవకాశాలు అందని ద్రాక్షల ఊరిస్తూనే ఉంటాయి. మన జిడిపి, సెన్సెక్స్ వృద్ధిరేట్లు అంతకంతకూ పెరుగుతూనే ఉంటాయి. అంతకుమించిన వేగంతో అసమానతలూ, ఆకలిచావులూ వృద్ధి చెందుతుంటాయి. వాపును చూసి బలమనుకునే పరిస్థితికి తెచ్చారు. మన ప్రభుత్వాలు ప్రజాసంక్షేమానికి లెక్కకు మించిన కొత్త కొత్త పథకాలెన్నో ప్రకటిస్తూనే ఉంటాయి. కానీ అవన్నీ ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో వికటిస్తూనే ఉన్నాయి. ప్రజల భద్రతకు కట్టుదిట్టమైన చట్టాలెన్నోఉంటాయి. అయినా దేశం నిండా హత్యలు, లైంగిక దాడులు నిత్యం జరుగుతూనే ఉంటాయి. పాలకులంతా అవినీతినిర్మూలనకు నిరంతరం దీక్ష బూనుతూనే ఉంటారు. కానీ వారే రోజుకొకరు అవినీతి ఊబిలో కంపుగొడుతుంటారు. ఇటువంటి స్థితిలో అభివృద్ధి అంటే ఏమిటో అర్థంగాక 75ఏళ్లుగా సామాన్య భారతమంతా సతమతమవుతూనే ఉంది. ●

# ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల షెడ్యూల్ జారీ చేయాలి

**అన్ని జిల్లాలకు డిఇఒ పోస్టులను మంజూరు చేయాలి**
**సిఎంకు యుఎస్‌పిసి లేఖ రాసిన స్టీరింగ్ కమిటీ**
**సెప్టెంబరు 1న పెన్షన్ విద్రోహదినం**

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదలీలకు సంబంధించిన షెడ్యూల్‌ను జారీ చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్‌పీసీ) డిమాండ్ చేసింది. యాజమాన్యాల వారీగా ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులను కల్పించాలని కోరుతూ శుక్రవారం ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు లేఖ రాసినట్టు యుఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ నాయకులు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలతోపాటు.. విద్యారంగం సమస్యలను పరిష్కరించడం కోసం ఉద్యమ కార్యాచరణను ప్రకటించారు. ఇందుకు సంబంధించిన అంశాలను స్టీరింగ్ కమిటీ సభ్యులు శుక్రవారం మీడియాకు తెలిపారు. విలేకరుల సమావేశంలో కె జంగయ్య, చావ రవి(టీఎస్ యూటీఎఫ్), వై అశోక్‌కుమార్, ముత్యాల రవీందర్(టీపీటీఎఫ్),ఎం రఘుశంకర్‌రెడ్డి, టి లింగారెడ్డి(డీటీఎఫ్), యు పోచయ్య(ఎస్టీఎఫ్), ఎస్ మహేష్(టీఎస్‌ఎంఎస్‌టీఎఫ్) యానం విజయకుమార్(ఎస్సీ, ఎస్టీ యూనియన్ టీఎస్) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టీరింగ్ కమిటీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్, మోడల్ స్కూల్స్, కేజీబీవీలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలతో సహా అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్ని జిల్లాలకు డీఈవో పోస్టులతోపాటు.. అన్ని మండలాలకు ఎంఈవో పోస్టులు మంజూరు చేసి డీఈవో, డిప్యూటీ డీఈవో, ఎంఈవో ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలన్నారు. పదోన్నతుల అనంతరం ఫీడర్ క్యాడర్లలో ఏర్పడే ఖాళీలతో సహా మొత్తం ఖాళీలను ప్రత్యక్ష నియామకాల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యక్ష నియామకాలు జరిగే లోపు విద్యాబోధనకు ఆటంకం కలుగకుండా పాఠశాలల్లో తాత్కాలిక ఉపాధ్యాయు లను(విద్యావాలంటీర్లను) నియమించాలన్నారు. జీవో 317 అమలు కారణంగా ఏర్పడిన సీనియారిటీ, స్పెషల్ కేటగిరీ, 13 జిల్లాలతో సహా భార్యా భర్తల సమస్యలపై పెండింగ్‌లో ఉన్న అన్ని అప్పీల్స్‌ను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం స్వచ్ఛ కార్మికులను, సర్వీస్ పర్సన్స్‌ను ప్రత్యేకంగా నియమించాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని యుఎస్‌పీసీ నాయకులు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు, సంఘాల ప్రతినిధులపట్ల పాఠశాలవిద్య డైరక్టర్ వ్యవహార శైలి మార్చుకోవాలి.. లేదా డైరక్టర్‌నే మార్చాలని.. డైరక్టర్ కార్యాలయంలో సందర్శన వేళలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులందరూ నల్లబ్యాడ్జిలు ధరించి విధులకు హాజరు కావాలని, భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు చేపట్టాలని నిర్ణయించినట్టు తెలిపారు. అదే రోజు సాయంత్రం జిల్లా కలెక్టరేట్ల ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించాలని నిర్ణయించారు. దసరా సెలవుల్లో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులు, నియామకాల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేయాలని కోరుతూ సెప్టెంబర్ 4న జిల్లా కేంద్రాల్లో సామూహిక నిరాహార దీక్షలు చేపట్టాలని నిర్ణయించినట్టు తెలిపారు. అప్పటికీ ప్రభుత్వం సమస్యను పరిష్కరించకపోతే వేలాది మందితో చలో సెక్రటేరియట్‌ను నిర్వహించాలని నిర్ణయించినట్టు యుఎస్‌పీసీ నేతలు తెలిపారు.

## సైనికులను గౌరవించుకోవాలి..
## భారంగా పరిగణించరాదు : మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** అమరవీరుల కుటుంబాలకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా, ఇతరు సదుపాయలను నిలిపివేసి, కేవలం ప్రభుత్వం ఉద్యోగం కల్పిస్తామని కర్నాటక కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై మంత్రి కెటిఆర్ స్పందించారు. జాతీయ వాదం గురించి పెద్దగా మాట్లాడే పార్టీ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం అవమానకరం అంటూ మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు. సాయుధ దళాల్లో పనిచేసిన సైనికులను మనం గౌరవించుకోవాలే కానీ ఆర్థిక భారంగా పరిగణించరాదన్నారు. ఈ నిర్ణయాన్ని కర్నాటక ప్రభుత్వం ఉపసంహరించుకుంటుందని ఆశిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చేందుకు నిన్న జరిగిన కేబినెట్ మీటింగ్ కర్నాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. కానీ అమరవీరుల కుటుంబాలకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా, ఇతర సదుపాయాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించిందన్నారు. కర్ణాటక కేబినెట్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని మాజీ సైనికులు తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు.

## బిజెపి రాష్ట్ర చీఫ్ బండి సంజయ్‌కు కేంద్ర బలగాల భద్రత కల్పించాలి

కుట్రలు చేస్తున్న టిఆర్ఎస్ నేతలు
పార్టీ సీనియర్ నేత గూడూరు నారాయణరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్‌కు కేంద్ర భద్రత కల్పించాలని బిజెపి సీనియర్ నేత గూడూరు నారాయణరెడ్డి కేంద్రమంత్రి హోంమంత్రి అమిత్ షాకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పోలీసులపై తమకు నమ్మకం పోయిందని, బండి సంజయ్‌కు ప్రాణహాని ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సిఆర్‌పిఎఫ్ సిబ్బందితో రక్షణ కల్పించాలన్నారు. బుల్లెట్ ప్రూఫ్ కారును సైతం అందించాలన్నారు. బండి సంజయ్ ప్రజాసంగ్రామ యాత్ర ప్రారంభించినప్పటికీ తెలంగాణ రాష్ట్ర సమితి నేతల సమస్యలు సృష్టిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ మతతత్వ మంటలను రాజేస్తూ బిజెపిని నిందిస్తుందన్నారు. మద్యం కుంభకోణం నుంచి దృష్టి మరల్చేందుకు అధికార పార్టీ పూనుకుందన్నారు. మద్యం స్కాం నుంచి రాష్ట్ర ప్రజలను దృష్టి మరల్చడానికి, టిఆర్ఎస్ ఉద్దేశ్యపూర్వకంగా హైదరాబాద్‌లో మునవర్ ఫరూఖీ ప్రదర్శన అనుమతించిందన్నారు. హిందూ సంఘాలు వ్యతిరేకిస్తున్నా షోకు అనుమతి ఇవ్వడం వెనుక మంత్రి కెటిఆర్ హస్తం ఉందన్నారు. బిజెపి మతోన్మాద జ్వాలను ఎగురవేస్తుందని సిఎం కెసిఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. గడిచిన ఎనిమిది సంవత్సరాలుగా హైదరాబాద్‌లో మత ఘర్షణలు లేవని, టిఆర్ఎస్, ఎంఐఎం కుట్రలతో నగరంలో ఏ సమయంలోనైనా మత కల్లోలాలు చోటు చేసుకునే అవకాశం ఉందన్నారు. మెజారిటీ ప్రజలను అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నాడని కెసిఆర్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు.

## రాష్ట్రంలో విద్వేషాలపై కేంద్రానికి నివేదిక పంపండి

గవర్నర్ తమిళిసైని కలిసిన విహెచ్‌పి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 26:** గవర్నర్ తమిళిసైని విశ్వహిందూ పరిషత్,భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమిగి సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా నగరంలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. కావాలనే విద్వేషాలను రెచ్చగొడుతున్నారని, అమాయకులు చిత్రహింసలు పెడుతున్నారని గవర్నర్‌కు తెలి పామని విహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు రామరాజు తెలిపారు. రాష్ట్రాన్ని కెసిఆర్ పాలిస్తుంటే.. ఓల్డ్ సిటీని ఎంఐఎం పాలిస్తోందని అన్నారు. ఇక్కడ జరుగుతున్న విషయాలను ఉన్నది ఉన్నట్లుగా కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని గవర్నర్‌ను కోరామని గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు భగవంతరావు చెప్పారు. ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నా ప్రభుత్వం, పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారని విమర్శించారు. మైనారిటీలను ఉసిగొల్పి పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. గణేశ్ ఉత్సవాలు ఎలాంటి అడ్డంకులు లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కోరామని చెప్పారు.

## కానిస్టేబుల్ అర్హత పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి నిరాకరణ

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు శాఖలో 16 వేల పైచిలుకు కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల భర్తీకి సంబంధించిన అర్హత పరీక్షకు అన్ని ఏ ర్పాట్లు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఈ పరీక్షలు ఆదివారంనాడు జరుగుతుండడం తెలిసిందే. ఆరు లక్షల 61 వేల మందికి పైగా అభ్యర్థులు పాల్గొంటు న్న ఈ అర్హత పరీక్ష ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ పరీక్ష కోసం ఉదయం తొమ్మిది గంటలకే అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు అను మతించనున్నారు. పది గంటల తరువాత ఒక్క నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను అనుమతించబోమని అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో బ్యాగులు, సెల్‌ఫోన్లు, స్కానర్లు, వాచ్‌లు, క్యాలిక్యులేటర్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించమని వారు తెలిపారు. అభ్యర్థులు తమ వెంట కేవలం హాల్ టికెట్‌తో పాటు పెన్ మాత్రమే తీసుకురావాలని అధికారులు కోరారు. హాల్ టికెట్‌పై అభ్యర్థులు తమ పాస్‌పోర్టు సైజ్ ఫోటోను అంటించాలని, లేకుంటే పరీక్షా కేంద్రాలలో అనుమతించేది లేదని అధికారులు వెల్లడించారు. హాల్ టికెట్లపై అభ్యర్థులు తమకు సంబంధించిన అన్ని వివరాలు వుండే లా చూసుకోవాలని, దీంతో పాటు ఎటువంటి గుర్తింపు కార్డు తేనవసరం లేదని వారు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో బయోమెట్రిక్ వేలిముద్రలు తీసుకుంటారని అధికారులు తెలిపారు.

## దుబాయ్ ఏజెంట్ మోసానికి గిరిజన యువకుడు బలి


మలావత్ గోపి (ఫైల్)

**హావేళిఘనపూర్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ఏజెంట్ మోసానికి ఓ గిరిజన యువకుడు పురుగుల మందు తాగి బలయ్యాడు. దుబాయ్ వెళితే బతుకు మారుతుందని అప్పు చేసి వెళ్లగా ఏజెంట్ మోసం వల్ల తిరిగి స్వగృహానికి రావడంతో అప్పుల భారం మోయలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన హావేళిఘనపూర్ మండలంలోని స్కూల్ తండా గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం స్కూల్ తండా గ్రామానికి చెందిన మలావత్ గోపి (35) మృతి చెందాడు. కామారెడ్డి జిల్లాకు చెందిన ఏజెంట్ మోహన్ ద్వారా దుబాయ్‌కు పని చేసేందుకు కంపెనీ వివరాలు చెప్పడతో నమ్మి డబ్బులు చెల్లించారు. మూడు నెలల క్రితం దుబాయ్‌కు వెళ్లిన గోపికి ఆ తరువాత తెలిసింది అసలు మోసం. ఏజెంట్ చెప్పిన కంపెనీలో కాకుండా వేరు ఒక కంపెనీలో పని చూపించారని, ఆ ప్రాంతంలో ఆహారం, వాతావరణం పడకపోవడంతో కుటుంబం ద్వారా మళ్లీ అప్పు చేసి డబ్బులు తెప్పించుకొని గ్రామానికి తిరిగి చేరుకున్నాడు. అదనపు డబ్బులు అప్పు భారంగా మారడంతో గత నెల రోజుల నుండి ఏజెంట్‌పై పలుమార్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పుడు, ఇప్పుడు డబ్బులు ఇస్తానని చెప్పి ఏజెంట్ ఇంత వరకు డబ్బులు ఇవ్వకపోవడంతో చేసిన లక్షల అప్పు, తిరిగి రావడానికి చేసిన అప్పు మీద పడటంతో చేసేదేమి లేక ఆవేదన చెందినట్లు కుంటుంబీకులు తెలిపారు. మృతుడు గోపి పలుమార్లు స్థానికులకు చెప్పిన ఫలితం లేకపోవడంతో గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని భార్య స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## కొత్త ఎక్సైజ్ పాలసీలో మా డిమాండ్లు పరిగణనలోకి తీసుకోండి

కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌కు
బార్ అండ్ రెస్టారెంట్ల అసోసియేషన్ వినతి

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రకటించబోయే నూతన ఎక్సైజ్ పాలసీలో తెలంగాణ రాష్ట్ర బార్ అండ్ రెస్టారెంట్స్‌ల డిమాండ్లను పరిగణలోకి తీసుకుని పాలసీని ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర బార్ అండ్ రెస్టారెంట్స్ లైసెన్సీ అసోసియేషన్ ఎక్సైజ్‌శాఖ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను కోరింది. ఈమేరకు అసోసియేషన్ సలహాదారు బాలరాజ్‌గౌడ్, అధ్యక్షులు జి.దామోదర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బార్ లైసెన్స్ ఫీజును ప్రస్తుతం వైన్‌షాప్ వారు చెల్లిస్తున్న మాదిరిగా ఆరు వాయిదాలలో అనగా ప్రతిరెండు నెలల ఒకసారి బ్యాంక్ గ్యారెంటీ లేకుండా చెల్లించుకునే అవకాశం కల్పించాలన్నారు. అలాగే బార్లకు ఇచ్చే మద్యం కోటా పరిమితిని 5టైమ్స్ నుంచి 8టైమ్స్‌కు పెంచాలన్నారు. అలాగే వైన్‌షాపుల వారికి ఇస్తున్న మాదిరిగా ఎంఆర్‌పి రౌండింగ్ ఆఫ్ ను మద్యం కోటాలో కలపకుండా మద్యం సరఫరా చేసి టర్నోవర్ టాక్స్ (టిఓటి)ను 13. 6శాతం నుంచి 10శాతం చేయాలన్నారు. అలాగే బార్‌లైసెన్స్ కాలపరిమితిని 5సంవత్సరాల కు ఒకసారి రెన్యూవల్ చేసుకునేలా వెసులుబాటు కల్పించాలన్నారు. దీంతోపాటు బార్ వేళలను 9గంటల నుంచి రాత్రి 1గంటల వరకు నడుపుకునేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా బారు వైన్‌షాప్‌కు మధ్యలో ఇంతకు ముందు 100మీటర్లు ఉండేదని కానీ ఈమధ్య ఈరూల్ తీసివేయడంతో ప్రస్తుతం కక్ష సాధింపులతో లైసెన్సీలు పక్క,పక్కనే పెట్టడానికి ముందుకు వస్తున్నారని దీంతో ఇద్దరు నష్టపోతున్నారన్నారు. కావున దీనికి కనీసం 500మీటర్ల దూరం ఉండేవిధంగా ఆదేశాలు జారీ చేయాలని కమిషనర్‌ను కోరామన్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణ, రాజుగౌడ్, కార్యదర్శి జి.వెంకటేష్‌గౌడ్, సంయుక్త కార్యదర్శి దేవరాజ్, కోశాధికారి శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా లక్ష మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

- గణేశ నవరాత్రులను పర్యావరణహితంగా జరుపుకోవాలి
- పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** పర్యావరణ సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని హెచ్‌ఎండిఎ కమిషనర్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అన్నారు. ఈనెల 31న వినాయకచవితి పండుగను పురస్కరించుకుని శుక్రవారం ఎంఎయుడి కార్యాలయంలో పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలను ఆయన పంపిణీ చేశారు. సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ బి.రాజమౌళి, అదనపు సంచాలకులు నాగయ్య కాంబ్లే, సంయుక్త సంచాలకులు డిఎస్ జగన్, డి శ్రీనివాస్, ఉప సంచాలకులు వెంకటేశ్వర్లు, సహాయ సంచాలకులు ఎం.యామని, హెచ్‌ఎండిఎ ఎస్‌ఈ పరంజ్యోతి, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీనివాసరావు, రాధ, హెచ్‌ఎండిఎ, పురపాలక శాఖ సిబ్బందికి మట్టి విగ్రహాలను పంపణీ చేశారు.

పండుగలను పర్యావరణహితంగా జరుపుకోవటం వల్ల పిల్లల్లో పర్యావణం పట్ల అవగాహన, చైతన్యం పెరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 2017 నుంచి మట్టి విగ్రహాలను హెచ్‌ఎండిఎ ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ప్రజల్లో పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని 2017లో 30వేల మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తే 2022లో లక్షల మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నగర వ్యాప్తంగా 39 ప్రాంతాలతో పాటు ఒక మొబైల్ వెహికిల్స్, ఐద రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల ద్వారా ఈనెల 25వ తేది నుంచి 30వ తేది వరకు మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విగ్రహాల పంపిణీకి పర్యవేక్షణకు ప్రాంతాలు వారి ఇంచార్జ్ అధికారులను నియమించారు.




## కాంగ్రెస్‌కు ఆజాద్ రాజీనామా చేయడం అత్యంత బాధాకరం

**సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు గాంధీ నెహ్రూ కుటుంబాలకు సన్నిహితంగా ఉండి దేశ విచ్ఛిన్నకర శక్తులపై పోరాటం చేయాల్సిన సమయంలో ఆజాద్ ఇలా రాజీనామా చేయడం అత్యంత బాధాకరం అని సిఎల్‌పి భట్టి విక్రమార్క అన్నారు. దేశం విపత్కర పరిస్థితుల్లో ఉందని, రాజ్యాంగ మూల సూత్రాలు లౌకికవాదం లాంటి అంశాన్ని నిలబెట్టి ముందుకు తీసుకుని వెళ్లాలన్నారు. అనేక విలువలతో కూడిన దేశ ప్రజాస్వామ్య మూలాలను బలోపేతం చేయడమే కాకుండా కుల మతాలకు అతీతంగా జాతి నిర్మాణంచేసి కాంగ్రెస్ పార్టీని నిలబెట్టుకోవల్సిన అవసరం ఉందన్నారు. సోనియాగాంధీ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా దేశం కోసం పార్టీ మూలసిద్ధాంతంతో పనిచేస్తున్న వీర వనిత అన్నారు. ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ తన శక్తినంత ధారపోసి దేశం కోసం, రాజ్యాంగ మూల సూత్రాలకు కాపాడుతూ పనిచేస్తున్న సమ యంలో కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసి అనేక ప్రభుత్వ బాధ్యతలు నిర్వహించిన ఆజాద్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం క్షోభకు గురిచేస్తుందన్నారు. ఆజాద్ రాజీనామా సందర్భంగా పార్టీపైన రాహుల్‌గాంధీపై లేవనెత్తిన అంశాలను తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు.

**కాంగ్రెస్‌కు ఆజాద్ రాజీనామా దురదృష్టకరం: నిరంజన్**

మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ కుటుం బంతో సన్నిహిత సంబంధాలను కలిగిన ఆజా ద్‌కు తప్పులుంటే సరిదిద్దే చనువు ఆ కుటుం బంతో ఉన్నా రాజీనామా చేయడం ద్రిగ్భ్రాం తిని కలిగిచిందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ అన్నారు. కష్టకా లంలో అండగా ఉండాల్సిన వారు దూరం కావడం బాధకరం అన్నారు.

## ముందే తీసుకుంటే కాలేజీలపై కఠిన చర్యలు

**గుర్తింపులేని సంస్థల్లో అడ్మిషన్లు తీసుకోవద్దు**
**నోటిఫికేషన్ తర్వాతే మేనేజ్‌మెంట్ కోటా సీట్లు భర్తీ చేయాలి**

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ఇంజనీరింగ్‌తోపాటు ఇతర వృత్తివిద్య కోర్సుల్లో మేనేజ్‌మెంట్ కోటా(బీ-కేటగిరీ) సీట్లను నోటిఫికేషన్ కంటే ముందే భర్తీ చేస్తే కాలేజీలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి హెచ్చరించారు. నిబంధన లకు విరుద్ధంగా అడ్మిషన్లు తీసుకునే కాలేజీలపై చర్యలు తప్పవన్నారు. తాము నోటిఫికేషన్ ఇవ్వక ముందే.. మార్గదర్శకాలను జారీ చేయకముందే అడ్మిషన్లు తీసుకుంటే అవి చెల్లుబాటు కావని స్పష్టం చేశారు. పలు కాలేజీలు నిబంధను అతిక్రమించి బీ-కేటగిరీ సీట్లను నింపుకుంటున్నట్లుగా తమకు ఫిర్యాదులు అందుతున్నాయని.. తాము బీ-కేటగిరీ సీట్ల అడ్మిషన్లకు నోటిఫికేషన్‌ను జారీ చేస్తామని ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైన తరువాతనే కాలేజీలు ఆయా మార్గదర్శకాలను అనుసరించి అడ్మిషన్లు తీసుకోవచ్చన్నారు. ఇంజనీరింగ్ బీ-కేటగిరీ అడ్మిషన్లకు సంబంధించి మూడు రోజుల్లో విధి విధానాలను ఖరారు చేస్తామన్నారు. ఏఐసీటీఈ, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోల ప్రకారమే కాలేజీలు ఈ సీట్లను భర్తీ చేసుకోవాలని, ప్రకటనకు ముందు భర్తీ చేసిన సీట్లు చెల్లవని లింబాద్రి స్పష్టం చేశారు. విద్యార్థులు మధ్యవర్తులను నమ్మి మోసపో వద్దని, కాలేజీలు సైతం విద్యార్థులను అనవసరంగా గందరగోళానికే గురిచేయరాదని ఆయన సూచించారు. గుర్తింపులేని విద్యా సంస్థల్లో అడ్మిషన్లు తీసుకోవద్దన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన(యుజీసీ), ఏఐసీటీఈ గుర్తింపులేని కాలేజీలు, విద్యాసంస్థలు, వర్సిటీల్లో విద్యార్థులు ప్రవేశాలు తీసుకోరాదని లింబాద్రి సూచించారు. కాలేజీలు, వర్సిటీలు సైతం ప్రవేశాలకు నోటిఫికేషన్ ఇవ్వరాదన్నారు. ఇలాంటి కాలేజీల్లో చదివితే ఆయా సర్టిఫికెట్లు చెల్లుబాటు కావన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులవుతారని అన్నారు. ఆఫ్ క్యాంపస్ పేరుతో ఇతరత్ర పేర్లతో తరగతును నిర్వహించరాదని ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి స్పష్టం చేశారు.

## శ్రీచైతన్య స్కోర్ స్టెమ్ ఛాలెంజ్ స్కాలర్‌షిప్ టెస్ట్

లోగోను ఆవిష్కరించిన అకడమిక్ డైరెక్టర్ సుష్మ

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** నాణ్యమైన విద్యను పొందలేకపోతున్న ప్రతిభావంతులైన పేద విద్యార్థుల కోసం స్కాలర్‌షిప్‌ను అందించి వారిని ప్రోత్సహించడం కో సం శ్రీచైతన్య విద్యా సంస్థలు అతిపెద్ద స్కాల ర్‌షిప్ ఎగ్జామ్ ను నిర్వహించనుంది. స్కోర్ స్టెమ్ ఛాలెంజ్- 2022 పేరుతో ఎగ్జామ్‌ను నిర్వహించనున్నట్టు శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్, ఇన్ఫినిటీ లెర్న్ కో-ఫౌండర్ సుష్మ బొప్పన తెలిపారు. ఇందుకు సంబంధించిన ఎగ్జామ్ లోగోను శుక్రవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ సీమ, ఇన్ఫినిటీ లెర్న్ సీఈవో ఉజ్వల్‌సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కోర్ స్టెమ్ ఛాలెంజ్-2022 పరీక్షో టాప్ ర్యాంకులు సాధించిన వారు అత్యంత నైపుణ్యత కలిగిన అధ్యాపకుల ద్వారా ప్రపంచస్థాయి శిక్షణను మరియు ఐఐటీ, జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలకు రిజల్ట్ ఓరియంటెడ్‌గా కోచింగ్‌ను పొందుతారని తెలిపారు. ఈ పరీక్ష రాయడానికి గ్రేడ్-1 నుంచి 13 వరకు విద్యార్థులు స్టేట్, సెంట్రల్ లేదా ఇంటర్నేషనల్ బోర్డ్‌కు అనుబంధంగా ఉన్న ఏదైనా విద్యా సంస్థల్లో చదువుతున్న వారు ఈ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పరీక్షను దేశ వ్యాప్తంగా ఎక్కడి నుంచైనా రాయవచ్చని తెలిపారు. పరీక్షను ఆన్‌లైన్‌తోపాటు.. ఆఫ్‌లైన్‌లో నిర్వహించనున్నట్టు చెప్పారు. ఆన్‌లైన్‌ఓ 26 ఆగస్టు నుంచి నవంబర్ 30 వరకు నిర్వహించనున్నారు. ఆఫ్‌లైన్‌లో సెప్టెంబర్ 18, అక్టోబర్ 16, నవంబర్ 13న నిర్వహించనున్నట్టు తెలిపారు. ఫలితాలను డిసెంబర్15న విడుదల చేయనున్నారు.




## అన్ని అంశాలకు కోర్టును ఆశ్రయించాల్సివస్తోంది

**ప్రశ్నిస్తే బిజెపి నేతలపై తప్పని టిఆర్ఎస్ నేతల దాడులు**
**బిజెపి సీనియర్ నేత రాంచందర్‌రావు**

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తాము అంశాలకు కోర్టును ఆశ్రయిస్తే తప్ప అనుమతులు రావడం లేదని బిజెపి సీనియర్ నేత రాంచందర్‌రావు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి నేతలు ప్రశ్నిస్తే వారిపై దాడులు చేస్తున్నారన్నారు. వరంగల్ పోలీసు కమిషనర్ సిటీ పోలీసు యాక్టు-30 అమలుకు ఉత్తర్వులు జారీ చేయడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. శుక్రవారం హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో బిజెపి సభను పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలంటూ పిలుపునిచ్చారు. బిజెపి ఏ కార్యక్రమాలు చేపట్టిన రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం హౌస్‌అరెస్టులు చేస్తుందన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఆందోళనలు చేయవద్దని హౌజ్ అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అన్నారు. తెలంగాణలో ఎవరు మంటలు పెడుతున్నారో సిఎం కెసిఆర్ తెలుపాలన్నారు. కెసిఆర్ కుమార్తెను ఓడించారని నిజామాబాద్ ఎంపి అరవింద్‌ను నియోజకవర్గంలో తిరగనివ్వడం లేదన్నారు. తెలంగాణలో స్వేచ్ఛ పోయిందన్నారు. గుండాయిజం నడుస్తుందని, టిఆర్ఎస్ తెలంగాణలో మంటలు పెడుతున్నారు. మునుగోడులో బిజెపిలో చేరిన వారిపై కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. బండి సంజయ్ పాదయాత్రను వెయ్యి కిలోమీటర్లకు చేరుకుందన్నారు. ఈ వెయ్యి కిలోమీటర్లు తిరిగినా ఒక్క చిన్న సంఘటన కూడా జరగలేదన్నారు. జనగామ జిల్లాలో ఓ మంత్రి కావాలని పాదయాత్రపై దాడి చేయిం చారన్నారు. బిజెపి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక శాంతిభద్రతల పేరుతో అడ్డుకోవాలని చూస్తున్నారన్నారు. కేంద్రహోంమంత్రి అమిత్ షా, పార్టీ అధ్యక్షులు నడ్డా వస్తే ఎందుకు భయపడుతున్నారన్నారు. ఆర్ట్స్ కళాశాలకు రూ.5లక్షలు కట్టిన తరువాత బహిరంగ సభకు అనుమతి లేదంటున్నారు. చట్టాన్ని ఉల్లంగించిన పోలీసులు అధికారులపై బిజెపి అధికారంలోకి వచ్చాక చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు అధికారులను సిఎం కెసిఆర్ ఉపయోగించుకుంటూనే బిజెపి, ఇడి సిబిఐలను ఉపయోగించుకుంటుందన్నారు.

## ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ ఉద్యోగవకాశాలను ధ్వంసం చేస్తోన్న మోడీ సర్కారు

- నాలుగు లేబర్‌కోడ్‌ల రద్దు ఉద్యమం మరింత ఉధృతం కావాలి
- ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపి జి.సంజీవరెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 26, ప్రభాతవార్త:** దేశం ఆర్థిక మందగమనంలో కూరుకు పోతూ, లక్షలాది మంది ఉద్యోగులు, ఉద్యోగాలు, ఉపాధి కోల్పోతుంటే ఉపాధినిస్తూ, లాభాలు ఆర్జిస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరిస్తూ ఉద్యోగ వకాశాలను ధ్వంసం చేస్తోందని ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపి జి.సంజీవరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళ్యాణమంటపంలో ఐఎన్‌టియుసి తెలంగాణ, ఎపి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మరోసారి ఐఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర విభాగం నేత ఆర్‌డి.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతలు పెద్దసంఖ్యలో పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంజీవరెడ్డి మాట్లాడారు. ప్రధానమంత్రి మోదీ ప్రైవేటీకరణ విధానాల వల్ల ఆయనకు సన్నిహితంగా ఉండే కొంతమంది కార్పొరేట్ స్నేహితులు లబ్ది పొందుతున్నారని, వీరి లబ్ధికోసమే ప్రభుత్వరంగ సంస్థలను విక్రయిస్తున్నారని ఆరోపించారు. స్వాతంత్ర్యం అనంతరం కాంగ్రెస్ పార్టీ దేశంలోని కార్మికుల హక్కుల రక్షణ, శ్రేయస్సు కోసం అనేక చట్టాలను తీసుకువచ్చిందని, నేడు మోదీ ప్రభుత్వం ఆ చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్‌కోడ్ చట్టాలను తీసుకువచ్చి దేశంలోని కార్మికుల హక్కులన్నీ హరించివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా కార్మికుల వేతనాలు, సామాజిక భద్రత, పారిశ్రామిక సంబంధాలు పూర్తిగా దెబ్బతింటాయని అన్నారు. కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలను దేశవ్యాప్తంగా మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల వైఖరి అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదించేవరకు శ్రామికవర్గం బలమైన పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టిసి నేతలు రాఘవయ్య, రాకేశ్వర్‌పాండే, బాబా సలీమ్ పాషా, జనక్ ప్రసాద్, ప్రకాశ్‌గౌడ్, నాగన్నగౌడ్, భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్, క్రాంతికుమార్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఐఎన్‌టియుసి తెలంగాణ, ఎపి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మాజీ ఎంపి, జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డిని సత్కరిస్తున్న తెలంగాణ రాష్ట్ర నేత ఆర్‌డి.చంద్రశేఖర్ తదితరులు



# భారత్, పాక్ మ్యాచ్ టిక్కెట్లకు ఫుల్ డిమాండ్!

**దుబాయి:** ఆసియాకప్‌లో భారత్ పాకిస్తాన్ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడవుతుంటాయి. ప్రారంభించిన కొన్ని నిమిషాలకే అన్ని టికెట్లు అమ్ముడుపోతాయి. ఐసిసిలాంటి మేజర్ టోర్నీలకైతే మరింత డిమాండ్ ఉంటుంది. ఇపుడు తాజాగా ఆసియాకప్ పోటీల్లో భార్ పాక్ మ్యాచ్‌కు ప్రకటించిన టికెట్లు అన్నీ కూడా అమ్ముడయిపోయాయి. ఆసియాకప్ తర్వాత రెండునెలల్లోనే ఆస్ట్రేలియా వేదికగా జరిగే టి20 ప్రపంచకప్‌లో కూడా భారత్ పాక్‌లు మరోసారి తలపడతాయి. ఈమ్యాచ్‌కు ఫిబ్రవరిలోనే టికెట్లు విడుదలచేస్తే ఐదునిమిషాల్లోనే టికెట్లన్నీ మాట్‌కేకుల్లా అమ్ముడుపోయాయి. ఇపుడు ఐసిసి భారత్ పాక్‌మ్యాచ్ చూడాలనుకునే అభిమానులకు మరో నాలుగువేలకుపైగా స్టాండింగ్‌రూమ్ టికెట్లు విడుదలచేసింది. ఒక్కో టికెట్ ధర 30 ఆస్ట్రేలియా డాలర్లు మన కరెన్సీలో సుమారు రూ.1670గా ఉంది. మొదట వచ్చినవారికి మొదట పద్దతిలో కేటాయిస్తున్నది. భారత్‌పాక్‌మ్యాచ్‌కోసం మరికొందరు అభిమానులకు ఛాన్స్ ఇచ్చాం. అక్టోబరు 23న ఆదివారం భారత్‌పాక్‌లమధ్య పోరు జరుగుతుంది. టీమిండియా పాక్ మ్యాచ్‌కున్న క్రేజ్‌ను దృష్టిలోపెట్టుకుని ఈనిర్ణయం తీసుకున్నామని వీటితోపాటు ఐసిసి ఆతిథ్యం, ఐసిసి ట్రావెల్స్ అండ్ టూర్స్‌ప్రోగ్రామ్స్ తరపున పరిమిత సంఖ్యలో ప్యాకేజిలుకూడా అందుబాటులోకి తెచ్చామని, నవంబరు 13న జరిగే మెగా టోర్నీ ఫైనల్‌మ్యాచ్ టికెట్లు కూడా అందుబాటులో ఉంచినట్లు ఐసిసి వెల్లడించింది.

# ఆసియాకప్‌లో పాక్‌పై భారత్ గెలుపు తథ్యం

## విండీస్ మాజీ క్రికెటర్ స్కాట్ స్టైరిస్

**వెల్లింగ్టన్:** ఆసియా కప్‌లో పాకిస్థాన్‌ను భారత్ జట్టు ఓడిస్తుందని న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ స్కాట్ స్టైరిస్ అంచనావేసాడు. శనివారంనుంచి ఆసియా కప్ ప్రారంభం అవుతుండగా టీమిండియా తన మొదటిమ్యాచ్‌లోనే చిరకాలప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడుతుంది.

అయితే ఈమ్యాచ్‌లో భారత్ జట్టే గెలుస్తుందని ఇప్పటికే మాజీ క్రికెటర్లు చాలామంది తమ అంచనాలను ప్రకటించారు. ఇపుడు ఇదే జాబితాలో స్కాట్ స్టైరిస్ కూడా చేరాడు. భారత్ పాకిస్థాన్‌మధ్య దుబాయ్ వేదికగా ఆదివారం రాత్రి 7.30 గంటలకు ఈ మ్యాచ్ జరుగుతుంది. ఆసియాకప్‌లో భారత్ పాకిస్థాన్ జట్లు 14 సార్లుపోటీపడితే ఇందులో ఎనిమిది మ్యాచ్‌ల్లో టీమిండియా విజయం సాధించింది. మిగిలిన ఆరుమ్యాచ్‌లకుగాను ఐదింట పాక్ గెలిస్తే ఒకమ్యాచ్ ఫలితం రాలేదు. ఆదివారం జరిగే మ్యాచ్‌లో కూడా భారత్ జట్టే హాట్‌ఫేవరేట్ అని మాజీ క్రికెటర్లు చెపుతున్నారు. ఆసియాకప్‌లో పాకిస్థాన్‌ను భారత్ జట్టు చిత్తుచేయగలదు. ఒక్కపాకిస్థాన్‌నే కాదు టోర్నీలో పోటీపడుతున్న మిగిలిన నాలుగు జట్లు కూడా భారత్‌ముందు నిలవలేవని టీమిండియాకి ఆ సత్తా ఉందని స్కాట్ స్టైరిస్ ప్రకటించాడు.



# శతాధిక టెస్ట్‌మ్యాచ్‌క్రికెటర్‌గా ఇంగ్లండ్‌పేసర్ జేమ్స్ ఆండర్సన్‌రికార్డు



**మాంచెస్టర్:** ఇంగ్లండ్ వెటరన్ పేసర్ జేమ్స్ ఆండర్సన్ అరు దైన రికార్డుసాధించాడు. క్రికెట్ చరిత్రలోనే మరెవ్వరికీ సాధ్యంకాని రికార్డు అందుకున్నాడు. సొంతగడ్డపై 100 టెస్ట్‌మ్యాచ్‌లు ఆడిన తొలిప్లేయర్‌గా ఆండర్సన్ చరిత్రకెక్కాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్ట్‌తో ఆండర్సన్ ఈ రికార్డు చేజిక్కించుకున్నాడు. 23 ఏళ్ల సుదీర్ఘ కెరీర్ ఉన్న క్రికెట్ దిగ్గజం సచిన్ టెలండూల్కర్‌కు కూడా ఈ రికార్డు సాధ్యం కాలేదు. సచిన్ సొంతగడ్డపై 94 మ్యాచ్‌లు మాత్రమే ఆడి ఈజాబితాలో రెండోస్థానంలో నిలిచాడు. ఆసీస్ దిగ్గజం రికీ పాంటింగ్ ష్వదేశంలో 92 టెస్టులతో మూడోస్థానంలో ఉంటే ఇంగ్లండ్ సీనియర్ బౌలర్ స్టువర్ట్‌బ్రాడ్ 91 టెస్టులతో నాలుగోస్థానంలో ఉన్నాడు. ఆండర్సన్ తర్వాత స్వదేశంలో వందటెస్టులు ఆడే అవకాశం ప్రస్తుతం స్టువర్ట్‌బ్రాడ్‌కు మాత్రమే ఉంది. ఇటీవలే 40వ ఏట ప్రవేశించిన ఆండర్సన్ వయసు మీదపడుతున్నా బౌలింగ్‌లో మాత్రం అదే పాటవం కొనసాగించాడు. ఇంగ్లండ్ తరపున 174 టెస్టులు ఆడి 658 వికెట్లు తీసాడు. అత్యధిక వికెట్లు తీసిన జాబితాలో ఆండర్సన్ మూడోస్థానంలో ఉన్నాడు



ఆట

# కౌంటీ క్రికెట్‌లోకి శుభమన్‌గిల్

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌లోని కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో భారత బ్యాటర్ శుభమన్‌గిల్ అరంగేట్రంచేయడానికి సిద్ధం అయ్యాడు. కౌంటీల్లోని గ్లామోర్గాన్‌జట్టు తరపున ఆడేందుకు అంతా సిద్ధంచేసుకున్నాడు. వీసా క్లియరెన్స్ రాగానే వెళతాడని అంచనా. 2022లో మిగిలిన సీజన్‌పాటు గిల్ గ్లామోర్గాన్ తరపున ఆడటం లాంఛనమేనని తెలుస్తోంది. కౌంటీల్లో గిల్ అరంగేట్రంచేస్తే ప్రస్తుత సీజన్‌లో కౌంటీల్లో ఆడేందుకు ఒప్పందంచేసుకున్న ఏడో భారత క్రికెటర్‌గా గిల్ నిలుస్తాడు. గిల్‌కంటే ముందు ఛతేశ్వర్‌పుజారా ససెక్స్ జట్టుకోసం, వాషింగ్టన్‌సుందర్ లాంకాషైర్‌తరపున, కృణాల్‌పాండ్యా రాయల్ లండన్‌కప్‌కోసం వార్విక్‌షైర్‌తరపున, కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో మహ్మాద్ సిరాజ్, మిడిల్‌సెక్స్ తరపున ఉమేష్‌యాదవ్, కెంట్ జట్టుతరపున నవదీప్‌సైనీలు ఇప్పటికే ఒప్పందాలుచేసుకున్నారు. వీరిలో పుజారా, సుందర్, పాండ్యా, ఉమేష్‌యాదవ్, సైనీలు ఇప్పటికే అరంగేట్రంకూడా పూర్తిచేసారు. కౌంటీల్లో ఆడేందుకు రాహుల్‌ద్రావిడ్‌ప్రోద్భలం ఉన్నట్లు సమాచారం. క్రికెటర్లు టచ్‌పోకుండా ఉండేందుకు కౌంటీల్లో ఆడేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇంగ్లండ్ పిచ్‌లపై రాణిస్తే వారి ఆటతీరు ఎంతో మెరుగుపడుతుందని వారి భావన. గతంలో రవిశాస్త్రి, సౌరవగంగూలీ తర్వాత కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో గ్లామోర్గాన్ తరపున ఆడిన మూడో ఇండియన్‌గా శుభమన్ గిల్ నిలుస్తున్నాడు. వెస్టిండీస్, జింబాబ్వే సిరీస్‌లలో గిల్ మంచి ఫామ్ చూపించాడు. జులైలో బర్మింగ్‌హామ్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన రీషెడ్యూలు టెస్టులో గిలక్ష్ రెండు ఇన్నింగ్స్‌లో 17, 4పరుగులుచేసి విఫలం అయ్యాడు. దేశీయ క్రికెట్‌లో రంజీట్రోఫీలో పంజాబ్‌తరపున 12 ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు ఆడినగిల్ 1176 పరుగులుచేసాడు.

# మహిళల సింగిల్స్‌లో సైనా ఓటమి



**టోక్యో:** జపాన్ రాజధాని టోక్యోవేదికగా జరుగుతున్న బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు పతకం ఆశలు రేపటిన సీనియర్ షట్లర్ సైనా నెహ్వాల్ నిరాశ పరిచింది. మహిళల సింగిల్స్ ప్రీక్వార్టర్స్‌లో థాయిలాండ్‌కి చెందిన బుసానన్‌చేతిలో సైనా గురువారం పోరాడి ఓడింది.

ఇప్పటికే గాయం కారణంగా ఈ టోర్నీకి పివిసింధు దూరం కాగా తప్పకుండా పతకం గెలుస్తుందని అందరూ ఆశించిన సైనా నెహ్వాల్‌కూడా ఇంటిబాట పట్టింది. 2012 లండన్ ఒలింపిక్స్‌లో కాంస్యపతకం గెలుపొందిన సైనా నెహ్వాల్ గత రెండుమూడేళ్లుగా గాయాలకారణంగా చెప్పుకోదగిన ప్రదర్శన చేయలేకపోయింది. ఇటీవల ముగిసిన కామన్వెల్త్ గేమ్స్‌కి కూడా గాయం కారణంగా సైనా నెహ్వాల్ దూరం అయింది. ఈ నేపథ్యంలతో ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో సత్తా చాటేలా కనిపించిన సైనా ఈరోజు మ్యాచ్‌లో 17:21, 21:16, 13:21 తేడాతో ఓటమి చవిచూసింది. నిజానికి మొదటి రెండుసెట్లలో బుసానన్‌కి సైనా గట్టిపోటీ ఇచ్చింది. ఇద్దరిమధ్య సుదీర్ఘ ర్యాలీలుకూడా నడిచాయి. కానీ చివరిసెట్‌లో సైనా తప్పిదాలు బుసానన్‌కి కలిసొచ్చాయి. ఇద్దరిమధ్య 64 నిమిషాలపాటు పోరుజరిగింది.

# కోబ్‌బ్రియాంట్‌కేసులో 31 మిలియన్ డాలర్ల పరిహారం



**లాస్‌ఏంజిల్స్:** అమెరికన్ బాస్కెట్ బాల్ దిగ్గజం కోబ్‌బ్రియాంట్ 2020లో హెలికాప్టర్ ప్రమా దంలో మృతిచెందిన సంగతి తెలిసిందే. లాస్‌ఏంజిల్స్ సబర్బన్‌లో పొగమంచుకారణంగా హెలికాప్టర్ కుప్ప కూలి మంటలు చెలరేగాయి. దీంతో బ్రియంట్ తోసహా ఆయన 13 ఏళ్లకూతురు జియానా దుర్మరణం చెందా రు. హెలికాప్టర్‌లో ఉన్న మరో ఎనిమిది మంది కూడా సజీవదహనం అయ్యారు. మృతదేహాలు గుర్తుపట్టలేనివిధంగా కలిపోయాయి. లాస్ ఏంజిల్స్ కౌంటీ డిప్యూటీస్‌తో అగ్నిమాపక అధికారులు అక్కడకు చేరుకుని ఫోటోలు తీసారు. ఆఫోటోలను సోషల్‌మీడియాలోషేర్‌చేయడంపై బ్రియంట్ భార్య వెనెస్సా ఎంతో మానసిక వేదనకు గురయింది. తన అనుమతిలేకుండా ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్‌చేయడంపై ఆమె దావావేసింది. బుధవారం దావాను పరిశీలించిన తొమ్మిది మందితోకూడిన ధర్మాసనం తీర్పును వెనెస్సాకు అను కూలంగా ఇచ్చింది. కోబ్‌బ్రియంట్ భార్యసహా మిగిలిన అందరికీ కలిపి లాస్‌ఏంజెల్స్ కౌంటీ 31 మిలియన్ డాలరనలపరి హారం చెల్లించాలని జ్యూరీ ఆదేశించింది. వెనెస్సా, బ్రియంట్‌కుటుంబంతోపాటు క్రిస్ చెస్టర్ ఆతనిభార్య సారా, కుమార్తెపేటన్‌కూడా ఈప్రమాదంలో మృతిచెందారు. మొత్తం పరిహారంలో వెన్సెకు 16 మిలియన్ డాలర్లు, చెస్టర్ కుటుంబానికి 15 మిలియన్ డాలర్లు చెల్లించాలని కౌంటీకి ఆదేశాలు జారీచేసారు. జ్యూరీ తీర్పు చదివిన వెంటనే వెనెస్సా బ్రియాంట్ భావోద్వేగంతో కన్నీటిపర్యంతం అయి కోర్టు ఆవరణనుంచి వెళ్లిపోయింది ఇన్‌స్టావేదికగా తన భర్త కూతురు జియానాఫోటోను షేర్‌చేస్తూ ఆల్‌ఫర్‌యు, ఐలవ్‌యు జస్టిస్ ఫర్‌కోబ్ అండ్ జిగి అని క్యాప్షన్ జతచేసింది.

# ఈక్విటీ సూచీలకు చివర్లో నష్టాలు

**ముంబై, ఆగస్టు 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం రోజంతా లాభాల్లో కొనసాగినప్పటికీ, చివరి గంటలో అమ్మకాలు జోరందుకోవ డంతో నష్టాల్లోముగిసాయి. దీంతో గత రెండు రోజుల వరుస లాభా లను బ్రేక్‌పడింది. మరోవైపు రూపాయి బలహీనత, చమురు ధరలు మరోసారి 100 డాలర్ల ఎగువకు చేరడం కూడా మార్కెట్లకు ప్రతికూలంగా మారింది. నిఫ్టీ ఉదయం 17,679పాయింట్ల వద్ద ట్రేడింగ్ ప్రారంభమై, చివరికి 82.50పాయింట్లు నష్టపోయి 17,522.45పాయింట్ల వద్ద నిలిచింది. సెన్సెక్స్ కూడా 310.71 పాయింట్లు క్షీణించి 58,774.72 పాయింట్లవద్ద నిలిచింది. మారుతి సుజుకి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, డాక్టర్ రెడ్డీస్, టైటాన్ కంపెనీ, విప్రో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్‌ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇన్ఫోసిస్, టిసిఎస్, ఎల్‌అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, హెచ్‌డి ఎఫ్‌సి, నెస్లే ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు నష్టపోయాయి. డాలరుతో పోలిస్తే మారకంలో రూపాయి విలువ రూ.79.86 వద్ద స్థిరపడింది. థెర్మాక్స్ షేర్లు ఇంట్రాడేలో 5శాతానికిపైగా లాభపడ్డాయి. ఆర్‌బిఎల్ బ్యాంకు షేర్లు గత మూడు రోజుల్లో 23శాతం పెరిగింది. రూ.మూడు కోట్ల నిధుల సమీకరణకు బోర్డు ఆమోదం తెలపడమే దీనికి కారణం. ఐడిబిఐ బ్యాంకు షేర్లు 9శాతానికి పైగా పుంజుకున్నా యి. రూ.247 కోట్ల ఆర్డర్లు వచ్చిన నేపథ్యంలో పిఎస్‌పి ప్రాజెక్ట్స్ షేర్లు ఇంట్రాడేలో 6శాతానికిపైగా లాభపడ్డాయి.



# పిఎఫ్ మనీ గోల్ మాల్..రూ.వెయ్యి కోట్ల కుంభకోణం

**ముంబై, ఆగస్టు 25:** ఇపిఎఫ్ఒ కుంభకోణం ముంబై లోని కండివాలి ప్రాంతంలో ఉన్న ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో వెలుగులోకి వచ్చింది. కండివాలి పిఎఫ్ ఆఫీస్ సీనియర్ సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ మచింద్ర బామ్నే, అప్పటి ఎయిర్‌లైన్ ఉద్యోగుల అక్రమ పిఎఫ్ క్లెయిమ్‌ల పరిష్కారంపై సస్పెండ్ చేయబడినట్లు తెలుస్తోంది. దీని కారణంగా ఉద్యోగులకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. దీనిపై దర్యాప్తు చేసేందుకు ఒక ఉన్నత అధికారి నియమించబడ్డారు. బామ్నే తన స్నేహపూర్వక ఎయిర్‌లైన్‌లోని చాలా మంది దేశీయ ఉద్యోగులను మోసం చేశాడు. అంతేకాకుండా ఈ కేసులో ఉన్న వ్యక్తులు




పలు డాక్యుమెంట్లను కూడా ధ్వంసం చేసి నకిలీ పేపర్లతో ఈ మోసానికిపాల్పడ్డారు. ఈ పెద్ద పిఎఫ్ రోపిడీ స్కామ్ 2019లోనే ప్రారంభమైనప్పటికీ, లాక్‌డౌన్ సమయంలో అది వేగవంతమైందని ఇపిఎఫ్ఒకు సంబంధించిన వర్గాలు వెల్లడించాయి. ఈ విషయం వెలుగులోకి రావడంతో ఇపిఎఫ్ఒ జెట్ ఎయిర్‌వేస్ పైలట్‌లను సంప్రదించింది. వారిని తమ భారతీయ పాన్‌కార్డ్ వివరాలను అందించాలని కోరింది. బ్యాంకు వారు పిఎఫ్ డబ్బును తిరిగి ఇవ్వడానికి చెక్కులు అడుగుతున్నారు. విదేశీ పైలెట్లు కూడా తమ డబ్బు కావాలంటూ ఎయిర్‌లైన్ కంపెనీకి మెయిల్స్ పంపుతున్నారు. నిందితులు ఉద్యోగుల పిఎఫ్ డబ్బును తస్కరించేందుకు బోగస్ ఖాతాలు తెరచి, ఆపై జెట్‌ఎయిర్‌వేస్ సహా ఇతర కంపెనీల్లో క్లెయిమ్‌లను మోసపూరితంగా సెటిల్ చేసినట్లు ఇపిఎఫ్ఒ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సభ్యుడు ప్రభాకర్ బానాసురే తెలిపారు. ఈ నిబంధనల ఉల్లంఘన, పన్ను ఎగవేత కారణంగా ఇపిఎఫ్ఒ సుమారు రూ.1000 కోట్ల నష్టపోయినట్లు ఆయన వెల్లడించారు. నిందితులకు కఠిన శిక్ష పడుతుందని, ఈ విషయం ఇప్పటికే కార్మిక శాఖ మంత్రి దృష్టికి వెళ్లినట్లు ఆయన చెప్పారు. రూ.1000 కోట్లను ఇంటి దొంగలు మాయం చేసిన వ్యవహారంలో సిబిఐ దర్యాప్తు చేయాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో జెట్ ఎయిర్‌వేస్ పిఎఫ్ ఖాతాలపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయాలని డిమాండ్ చేశానని ప్రభాకర్ బాణాసురే తెలిపారు.

# వేల కోట్ల పెట్టుబడులు కుమ్మరిస్తున్న వేదాంత

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** మెటల్ ధరలు క్షీణిస్తున్నప్పటికీ ఈ యేడాది పెట్టుబడి వ్యయాలకు కోత పెట్టబోమంటూ వేదాంత లిమిటెడ్ స్పష్టం చేసింది. జింక్, ఆయిల్ అండ్ గ్యాస్, అల్యూమినియం వ్యాపారాల్లో భారీ ప్రణాళికల్లో ఉంది. 2022-23లో రెండు బిలియన్ డాలర్లు వెచ్చించనున్నట్లు వేదాంత తెలియచేసింది. దేశీయ మినరల్స్ అండ్ మెటల్స్ పరిశ్రమపై ఎన్‌ఎండిసి, ఫిక్కీ సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో విషయాలు వెల్లడించారు. రాబోయే రెండేళ్లలో సుమారు మూడు బిలియన్ డాలర్లు మూల ధనాన్ని వెచ్చించనున్నట్లు వేదాంత 57వ వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారులనుద్దేశించి కంపెనీ చైర్మన్ అనిల్ అగర్వాల్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న 18 బిలియన్ డాలర్ల ఉంచి మరో ఎనమిదేళ్లలో 100 బిలియన్ డాలర్ల కంపెనీగా మారాలని లక్ష్యంగా పెట్టుకుంది. కాగా భారతదేశంలో ఇంటిగ్రేటెడ్ సెమీ కండక్టర్ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటుకు ప్రపంచంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీదారులలో ఒకటైన ఫాక్స్‌కాన్‌తో వేదాంత ఇప్పటికే ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా రెండులక్షల ఉద్యోగాలు లభించనున్నాయి. వేదాంత రిసోర్సెస్ లిమిటెడ్ అనుబంధ సంస్థ వేదాంత లిమిటెడ్, దేశం అంతటా చమురు, గ్యాస్, జింక్, సీసం, వెండి, రాగి, ఇనుప ఖనిజం, ఉక్కు, అల్యూమినియం, పవర్ వ్యాపార నిర్వహణలో ప్రపంచంలోని ప్రముఖ కంపెనీలలో ఒకటిగా నిలుస్తోంది.




# ఉద్యోగులకు టిసిఎస్ 100% వేరియబుల్ పే

**ముంబై, ఆగస్టు 25:** దేశంలోని మేజర్ ఐటి కంపెనీలన్నీ వేరియబుల్ పే విషయంలో ఉద్యోగులకు షాకివ్వగా దేశీయ అతిపెద్ద సాఫ్ట్‌వేర్ సంస్థ టిసిఎస్ మాత్రం భిన్నంగా వ్యవహరిస్తోంది. మొదటి త్రైమాసికంలో తన ఉద్యోగులకు 100శాతం వేరియబుల్ వేతనాన్ని చెల్లిస్తున్నట్లు స్పష్టం చేసింది. జూన్ త్రైమాసికంలో సీనియర్ ఉద్యోగులకు వేరియబుల్ పే రోల్ అవుట్‌ను టిసిఎస్ ఒక నెల ఆలస్యం చేసిందన్న నివేదికల నేపథ్యంలో టిసిఎస్ ఈ క్లారిటీ ఇచ్చింది. పలు నివేదికల్లో తెలిపినట్లు 2022-23 ఆర్థిక సంవత్సరం మార్చి-జూన్ త్రైమాసికంలో సి3ఎ, సి3బి, సి4, ఉద్యోగులకు వేరియబుల్ పే చెల్లింపు ఆలస్యం చేయడం లేదని తెలిపింది. సాధారణ ప్రక్రియ ప్రకారం వేరియబుల్ పే ఒకటి లేదా రెండు నెలల్లో చెల్లిస్తామని, ఈ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేదని పేర్కొంది. 100శాతం చెల్లిస్తామని టిసిఎస్ ఉద్యోగులకు భారీ ఊరటనిచ్చింది. కాగా మార్జిన్‌లపై ఒత్తిడి, సప్లై చెయిన్‌సమస్యలు, టెక్నాలజీలో కొత్త పెట్టుబడుల కారణంగా ఇన్ఫోసిస్, విప్రోతో సహ ఇతర ఐటి మేజర్లు కూడా తమ ఉద్యోగుల వేరియబుల్ వేతనాన్ని తగ్గించడమో, లేదా ఆలస్యం చేసిందని వార్తలు వెలువడిన విషయం విదితమే. ముఖ్యంగా విప్రో సి-సూట్ స్థాయి ఎగ్జిక్యూటివ్‌లకు మేనేజర్‌ల వేరియబుల్ పేని కూడా నిలిపివేసినట్లు సమాచారం. ఫ్రెషర్స్ నుంచి టీమ్ లీడర్ల వరకు గ్రేడ్‌లలోని ఉద్యోగులు మొత్తం వేరియబుల్ పేలో 70శాతం మాత్రమే పొందనున్నారని తెలుస్తోంది.




# ఫేస్‌బుక్, వాట్సాప్‌లకు హైకోర్టు ఝలక్

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** తమ 2021 అప్‌డేటెడ్ ప్రైవసీ పాలసీపై కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) విచారణ చేపట్టడాన్ని సవాలుచేస్తూ వాట్సాప్, ఫేస్‌బుక్ దాఖలుచేసిన పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఈ పిటిషన్లకు విచారణార్హత లేదని తేల్చి చెప్పింది. విచారణను కొనసాగించాలంటూ గతంలో ఏకసభ్య ధర్మాసనం వెలువరించిన తీర్పుతో డివిజన్ బెంచ్ ఏకీభవించిది. దీంతో సిసిఐ వాట్సాప్ కొత్త ప్రైవసీ పాలసీపై విచారణ కొనసాగించేందుకు మార్గం సుగమమైంది. 2021 జనవరిలో వాట్సాప్ కొత్త ప్రైవసీ పాలసీని తీసుకొచ్చింది. దీని ప్రకారం, యూజర్లు వాట్సాప్ బిజినెస్ అకౌంట్లతో జరిపే సంభాషణకు సంబంధించిన సమాచారాన్ని ఫేస్‌బుక్‌తో పంచుకొనేందుకు అనుమతి లభిస్తుంది. కొత్త పాలసీకి అంగీకరించని వారి ఖాతాలను రద్దు చేస్తామని తొలుత హెచ్చరించింది. కానీ దీనిపై తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తమైంది. ఇది వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేనని అభ్యంతరాలు వచ్చాయి. దీంతో దీనిపై కేంద్ర ప్రభుత్వం కూడా జోక్యం చేసుకొంది. వెంటనే పాలసీ అమలును నిలిపివేయాలని కోరింది. ఐటి చట్టంలోని నిబంధనలకు ఈ కొత్త పాలసీ పూర్తి విరుద్ధంగా ఉందని తేల్చి చెప్పింది. చివరకు ఈ విషయంలో వెనక్కి తగ్గిన వాట్సాప్ పాలసీని నిలిపివేస్తున్నట్లు తెలిపింది.




# వాణిజ్యం

## ఎయిర్‌టెల్‌లో మిట్టల్ వాటా పెంపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** భారతీ ఎయిర్‌టెల్‌లో చైర్మన్ సునీల్ మిట్టల్ తన వాటాను మరింత పెంచుకోబోతున్నారు. ఈ మేరకు సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న టెలికం కంపెనీ సింగ్‌టెల్‌కు ఎయిర్‌టెల్‌లో ఉన్న వాటా నుంచి 3.3 శాతం వాటాలను కొనుగోలు చేయనున్నారు. ఇది పూర్తిగా షేర్ల కొనుగోలు ఒప్పందం. దీని విలువ దాదాపు రూ.12,895 కోట్లు. ప్రమోటర్ సంస్థ భారతీ టెలికం పేరు మీదుగా ఈ ఒప్పందాన్ని పూర్తిగా చేయనున్నారు. 90 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తికానున్నట్లు సమాచారం. దీంతో కంపెనీలో మిట్టల్ కుటుంబ వాటా 24.13 శాతానికి చేరనుంది. సింగ్‌టెల్, భారతీ గ్రూప్ గత రెండు దశాబ్దాలుగా వ్యాపార భాగస్వాములుగా కొనసాగుతున్నాయి. అయితే సింగ్‌టెల్ తమ వ్యాపార విస్తరణ, 5జి అమలు కోసం మూలధన పెట్టుబడి అవసరాల నిమిత్తం కొన్ని సంస్థల నుంచి పెట్టుబడులను ఉపసంహరించుకుంటోంది. ఈ క్రమంలోనే తాజాగా ఎయిర్‌టెల్‌లో వాటాలను విక్రయిస్తోంది. భారతీఎయిర్‌టెల్ ప్రమోటర్ కంపెనీ అయిన భారతీ టెలికంలో మిట్టల్ కుటుంబానికి నేరుగా 6.04శాతం, సింగ్‌టెల్‌కు 13.8శాతం వాటాలున్నాయి. తాజా ఒప్పందం తర్వాత ఎయిర్‌టెల్‌లో సింగ్‌టెల్ వాటా 29.7శాతానికి చేరుతుందని కంపెనీ పేర్కొంది. దీంట్లో 19.2 శాతం పరోక్షంగా భారతీ టెలికం ద్వారా, 10.5శాతం నేరుగా ఎయిర్‌టెల్‌లో వాటాలుంటాయని ఓ ప్రకటనలో పేర్కొంది. ఎయిర్‌టెల్ ప్రస్తుత మార్కెట్ టర్నోవర్ రూ.4.15 లక్షల కోట్లుగా ఉంది.




## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 97 |
| డ్రెస్డ్ | (Dressed) | 119 |
| విత్ స్కిన్ | (with skin) | 173 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 196 |

Printed and Published by Girish Sangi, CMD And Manging Editor On Behalf Of Aga AGA Publications LTD, MGM Hospital road Warangal , TELANGANA-506002 RIN No ; 64849/96 Editor * Damerla Saibaba, * Responsible for Selection Of News Under the PRB Act. Regd : No.H/SD/337/12-14 postal line liance-L/R NP WGL-8/12-14